www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఆదిలాబాద్
16
సోమవారం 21 ఆగస్టు 2017



- పశువుల అలంకరణ సామగ్రితో కిటకిటలాడిన దుకాణాలు
- బసవన్నలకు పూజ సామాను కొనుగోలు చేసిన రైతన్నలు
- శ్రావణ మాసం ముగింపు సందర్భంగా నందీశ్వరానుగ్రహానికి రైతుల పూజలు

(లోపలి పేజీల్లో..)

నేడే పొలాల అమావాస్య



రైతు గోస



- ఆగమవుతున్న అన్నదాతల బతుకులు !
- దిగుబడి రాదన్న బెంగతో ఒకరు.. అప్పులు తీర్చే మార్గం లేక మరొకరు
- జిల్లాలో ఒకే రోజు ఇద్దరు రైతుల బలవన్మరణాలు
- అనాథలవుతున్న రైతు కుటుంబాలు
- ఆపన్నహస్తం కోసం రైతుల ఎదురు చూపులు



నమ్ముకున్న వ్యవసాయం ఆదుకుంటుందన్న ధీమాతో సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతకు అడుగడుగునా.. అవస్థలే ఎదురవుతున్నాయి. వర్షాభావ పరిస్థితులకు బాధ పడాలో లేదా సమృద్ధిగా కురిసిన వర్షాలకు సంబుర పడాలో అర్థంకాక అన్నదాతల బతుకులు ఆగమవుతున్నాయి. అప్పు సప్పు చేసి పంటలను వేసినా.. వరుణుడి కరుణ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. అయితే గడిచిన ఎనిమిది నెలల్లోనే జిల్లా వ్యాప్తంగా 20మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. అప్పటి వరకు ధీమాగా ఉన్న ఆ రైతు కుటుంబాలు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో అనాథలుగా మారుతున్నాయి. ఏటా పంట చేతికి వచ్చిన సమయంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కనిపిస్తుంది. కానీ, ఈ యేడు పంట చేతికి రాక ముందే దిగుబడి రాదన్న బెంగతో ఒకరు.. అప్పులు తీరవన్న ఆవేదనతో మరొకరు పురుగుల మందును, ఉరి తాళ్లను ఆశ్రయించి ఉసురు తీసుకుంటున్నారు.

2

జిల్లా ఆస్పత్రుల్లో.. మహారాష్ట్ర వాసుల ప్రసవాలు



- ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మహారాష్ట్ర గర్భిణుల చూపు
- పెరుగుతున్న ప్రసవాల సంఖ్య
- వసతుల కల్పనతో సర్కార్ వైద్యం పై రోగుల ఆసక్తి
- అందరి చూపు 'కేసీఆర్ కిట్' పైనే!

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'కేసీఆర్ కిట్' పథకం జిల్లాలోని పేదగర్భిణులకు వరంగా మారింది. అయితే జిల్లా సరిహద్దుల్లో ఉన్న మహారాష్ట్ర వాసులు సైతం ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని సమాచారం. వీరంతా తెలంగాణ రాష్ట్రంలో జీవిస్తున్నట్లుగా ఆధార్ కార్డులను మార్చుకుంటున్నారు. దీంతో వారికి ప్రభుత్వ పరంగా అందించే అన్ని రకాల సేవలు పొందుతున్నారు.

3



ఆడలో గొర్రెలను పంపిణీ చేస్తున్న మంత్రి

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామాల్లో మౌలిక సౌకర్యాలను కల్పిస్తాం
- కులవృత్తులను ఆర్థికంగా ఆదుకుంటాం
- అర్హులైన దళితులకు మూడెకరాల స్థలాన్ని అందిస్తున్నాం
- వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి రూ.4వేలు అందిస్తాం
- జైనథ్ మండలంలోని అడ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంలో రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న వెల్లడి

6

ముంచెత్తిన ముసురు

- జిల్లాలో కురిసిన భారీ వర్షంతో దెబ్బతిన్న పంటలు
- పరవళ్లు తొక్కిన కుంటాల, పొచ్చెర జలపాతాలు
- ప్రాజెక్టులు, చెరువుల్లోకి చేరుతున్న వరద నీరు
- జలకళను సంతరించుకుంటున్న చెరువులు, కుంటలు

నేరడిగొండలో వర్షానికి దెబ్బతిన్న పత్తి పంట





పరవళ్లు తొక్కుతున్న కుంటాల జలపాతం

6

నిర్మల్ జిల్లాలో ప్రొటోకాల్ దుమారం!

◆ మంత్రులు, ఎమ్మెల్యేలంతా సెగ్మెంట్‌లలోనే మకాం ◆ అవస్థలు పడుతున్న పోలీసు, రెవెన్యూ అధికారులు ◆ అప్పటికప్పుడే కార్యక్రమాల షెడ్యూల్



కొత్తగా ఏర్పాటైన నిర్మల్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, అలాగే సంబంధిత శాఖల సిబ్బందికి ప్రొటోకాల్ వ్యవహారం తీవ్ర ఇబ్బందులను సృష్టిస్తోందంటున్నారు. మంత్రులు, సంబంధిత నియోజకవర్గాల ఎమ్మెల్యేలు అంతా తమ సెగ్మెంట్‌లకే పరిమితమైపోతుండడంతో అక్కడి ప్రభుత్వ అధికారులకు తలకు మించిన భారమవుతోందంటున్నారు. సెలవు రోజుల్లో కూడా అధికారులకు అమాత్యుల ప్రొటోకాల్ నిర్వహణ భారం తప్పడం లేదంటున్నారు. గతంలో మంత్రి గానీ, స్థానిక ఎమ్మెల్యే గానీ తమ తమ నియోజకవర్గాల్లో పరిమితంగా పర్యటించేవారు. అలాగే మంత్రులు సైతం రాష్ట్రమంతటా పర్యటించేవారు. అలాగే ఎమ్మెల్యేలు కూడా తమ ఇంటి వద్దనే ఉంటూ కార్యకలాపాలు చక్కదిద్దేవారు. కొత్తగా జిల్లాలు ఏర్పడడం దీనికి తోడుగా మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ నియోజకవర్గాల పర్యట్యానకే అధిక ప్రాధాన్యమివ్వాలని, ఇతర సెగ్మెంట్‌ల విషయాల్లో తలదూర్చవద్దని సీఎం కేసీఆర్ స్వయంగా ఆదేశించడంతో గత పరిస్థితి మారిపోయింది. మంత్రులు మాత్రం అక్కడి ఎమ్మెల్యే ఆహ్వానం మేరకు మాత్రమే ఇతర సెగ్మెంట్‌లలో పర్యటించాల్సిన పరిస్థితి నెలకొంది. దీని కారణంగా మంత్రులు, ఎమ్మెల్యేలు కేవలం తమ సెగ్మెంట్‌లకే పరిమితమవుతూ విస్తృతంగా పర్యటిస్తున్నారు. మంత్రులు ఎమ్మెల్యేల విస్తృత పర్యటనలలో సంబంధిత అధికారులపై అదనపు భారం పడుతోంది. పర్యటనకు సంబందించిన ఏర్పాట్లు అలాగే కార్యక్రమాల్లో పాల్గొనడంతో తమ సాధారణ విధుల విషయంలో అధికారులు, సిబ్బంది సీరియస్‌గా దృష్టి సారించడం లేదంటున్నారు. మంత్రి గానీ, ఎమ్మెల్యే గానీ ఒక గ్రామ పర్యటనకు వస్తున్నాడంటే ఇక ఆ రోజంతా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అంతా అక్కడ మకాం వేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనికి తోడు కార్యక్రమ ఏర్పాట్లు, అమాత్యులకు భోజనం, ఇతర టీ, స్నాక్స్‌ల కోసం అయ్యే ఖర్చులు అధికారులు తమ జేబుల్లోంచి చెల్లించుకోవాల్సి వస్తుందంటున్నారు. ఇలా అర్థిక భారం, పని భారం క్రమంగా పెరిగిపోతుండడంతో నేతల పర్యటనలు అంటేనే అధికారులు జడుసుకుంటున్నారన్న విమర్శలున్నాయి.

● సెగ్మెంట్‌లకే పరిమితమవుతున్న నేతలు

ముఖ్యంగా నిర్మల్ జిల్లా కొత్తగా ఏర్పడడంతో దీని పరిధి తగ్గిపోయింది. జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లుండగా ఒక నియోజకవర్గానికి మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. రెండు సెగ్మెంట్‌లలో ఎమ్మెల్యేలు అంతా తామై వ్యవహరిస్తున్నారు. నిర్మల్‌కు చెందిన మంత్రి పక్కనే ఉన్న ముథోల్, ఖానాపూర్ సెగ్మెంట్‌లలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకునే పరిస్థితి లేదంటున్నారు. నియోజకవర్గాలకు అక్కడి ఎమ్మెల్యేలే బాస్‌లన్న సంకేతాలు ఉండడమే దీనికి కారణమంటున్నారు. ఇటీవల ఖానాపూర్‌లో అక్కడి ఎమ్మెల్యే రేఖా నాయక్, మాజీ ఎంపీ రమేష్ రాథోడ్‌ల మధ్య మంత్రి అల్లోల సమక్షంలోనే వాగ్వాదం జరిగినప్పటికీ ఆయన వారిద్దరిని స్వయంగా వారించే ప్రయత్నం చేయకపోవడం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది. మంత్రి జోక్యం చేసుకుంటే స్థానిక ఎమ్మెల్యే చిన్న బుచ్చుకుంటారన్న భావనతోనే మంత్రి మిన్నకుండి పోయారంటున్నారు. కాగా, ముథోల్ సెగ్మెంట్‌లో అక్కడి ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, ఖానాపూర్ సెగ్మెంట్‌లో రేఖా శ్యాం నాయక్‌లు ఎక్కువగా గడుపుతూ ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ముఖ్యంగా నిర్మల్ సెగ్మెంట్‌లో మాత్రం పరిస్థితి మరింత గంభీరమవుతోంది. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఎక్కువగా సెగ్మెంట్‌లోనే గడుపుతున్నారు. ప్రతీరోజు ఆయన సెగ్మెంట్‌లో పర్యటిస్తూ ఉదయం నుంచి సాయంత్రం వరకు బిజీగా మారిపోతున్నారు. అధికారిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు, ప్రైవేటు కార్యక్రమాల్లో మంత్రి చురుకుగా పాల్గొనడంతో సంబంధిత శాఖల అధికారులు, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పోలీసులు హైరానాకు గురవుతున్నారంటున్నారు.

● అధికారులకు తప్పని తిప్పలు

జిల్లాలోని మూడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో పోలీసు అదికారులు రెవెన్యూ శాఖ అదికారులు మంత్రి, ఎమ్మెల్యేల నిరంతర కార్యక్రమాలతో తిప్పలు పడుతున్నారు. ప్రతీరోజు అమాత్యుల కార్యక్రమాలు ఉంటున్నందున అధికార యంత్రాంగం వారికి అందుబాటులో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఏ నిమిషంలో అమాత్యులు ఏ శాఖ సమాచారాన్ని కోరుతారో తెలియని పరిస్థితి ఉందంటున్నారు. అలాగే అక్కడికక్కడే సిఫార్సులు కూడా చేస్తుండడంతో యంత్రాంగం ఇబ్బందుల పాలవుతుందంటున్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు స్థానికంగా ఉంటుండడంతో పాలన గాడిన పడే కన్నా తిరోగమనం వైపు పయనిస్తోందంటున్నారు. అయితే, పోలీసు శాఖ పరిస్థితి మాత్రం మరింత దయనీయంగా మారుతోందంటున్నారు. అసలే సిబ్బంది కొరత సమస్యను ఎదుర్కొంటున్న పోలీస్ శాఖకు ప్రొటోకాల్ వ్యవహారం మరింత భారంగా మారుతోందంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు మంత్రి, ఎమ్మెల్యేల వెంట పోలీసులు ఉండాల్సి వస్తుందంటున్నారు. ఇదిలా ఉండగా ఈ పర్యటనలు, కార్యక్రమాల సందర్భంగా పెద్ద మొత్తంలో కూడా నిధుల వ్యయమవుతున్నాయి. ఈ ఆర్థిక భారం మోయలేక సంబంధిత రెవెన్యూ అధికారులు తప్పించుకొని తిరగాల్సిన పరిస్థితి తలెత్తుతోందంటున్నారు.

● అప్పటికప్పుడే పర్యటనలు.. నిర్ణయాలు

కాగా, మంత్రులు, ఎమ్మెల్యే పర్యటన షెడ్యూల్ అప్పటికప్పుడే రూపొందిస్తున్నారు. అలాగే వీరు తాము జరిపే పర్యటన సందర్భంగా స్థానిక ప్రజల డిమాండ్ల మేరకు అక్కడికక్కడ వివిధ పనుల కొరకు సిఫార్సులు చేస్తుండడం, హామీలు ఇస్తుండడంతో సంబందిత శాఖ అధికారులు హడలెత్తిపోతున్నారంట్యూన్నారు. ప్రస్తుతం అమాత్యుల పర్యటనలు అంటేనే సంబందిత శాఖ అదికారులు ఇక్కట్లకు గురవుతున్నారంటున్నారు. వీరికి తోడుగా పోలీసుల పరిస్థితి మరింద దయనీయంగా మారిదంటున్నారు. నిర్మల్‌లో టౌన్, రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారిందంటున్నారు. మంత్రి పర్యటనల సందర్భంగా వీరిద్దరిరీ తమ బాద్యతలు కత్తి మీద సాముగా మారుతున్నాయన్న అభిప్రాయాలున్నాయి.

● ఆందోళనకు గురి చేస్తున్న ఆర్థిక భారం

మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనే వివిధ కార్యక్రమాల కోసం జరిగే ఖర్చు సంబందిత శాఖల అధికారులు భరించాల్సి వస్తోందంటున్నారు. అలాగే ఏ శాఖ ముందుకు రాకపోతే ఆ భారమంతా రెవెన్యూ శాఖనే భరించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. దీంతో సంబంధిత శాఖ అదికారులు హైరానాకు గురవుతున్నారంటున్నారు.

(- ఆంధ్రజ్యోతి, నిర్మల్)

ఆగమవుతున్న అన్నదాతల బతుకులు!

■ ఆదిలాబాద్ జిల్లాలో ఒకేరోజు ఇద్దరు రైతుల బలవన్మరణాలు ■ అనాథలవుతున్న కుటుంబాలు ■ ప్రత్యేక రాష్ట్రంలోనూ ఆగని ఆత్మహత్యలు



ఆత్మహత్య చేసుకున్న రైతు మల్లయ్య(ఫైల్)

నమ్ముకున్న వ్యవసాయం ఆదుకోక పోతుందన్న దీమాతో సాగుకు సన్నద్ధమవుతున్న అన్నదాతకు అడుగడుగునా అవస్థలే ఎదురవుతున్నాయి. వర్షాభావ పరిస్థితులకు బాధ పడాలో లేదా సమృద్ధిగా కురిసిన వర్షాలకు సంబర పడాలో అర్థంకాక అన్నదాతల బతుకులు ఆగమవుతున్నాయి. అసలే సాగునీటి వసతులు అంతంత మాత్రంగా ఉన్న జిల్లాలో ఎక్కువగా వర్షాధార పంటలనే సాగు చేస్తుంటారు. అప్పులు చేసి పంటలను వేసినా వరుణుడి కరుణ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితులు దాపురిస్తున్నాయి. అయితే గడిచిన 8 నెలల్లోనే ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 20మంది రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారు. జిల్లాలో జరుగుతున్న రైతు ఆత్మహత్యలకు అసలు కారణం పత్తి పంట సాగేనని ప్రభుత్వం గతేడు భావించి పత్తి పంటకు ప్రత్యామ్నయంగా సోయా, కంది పంటలను సాగు చేయాలని జోరుగా ప్రచారం చేసింది. దీంతో ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించి పత్తి పంట సాగు తగ్గింది. అయినా ప్రత్యామ్నాయ పంటలకు ఆశించిన స్థాయిలో ధరలు లేక పోవడంతో లాభాల మాట దేవుడెరుగు గానీ నష్టాలే మిగిలాయి. ప్రతియేటా పంట చేతికి వచ్చిన సమయంలో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం కనిపిస్తోంది. కానీ, ఈ యేడు పంట చేతికి రాక ముందే దిగుబడి రాదన్న బెంగతో ఒకరు, అప్పులు తీరవన్న ఆవేదనతో మరొకరు పురుగు మందులను, ఉరి తాళ్లను ఆశ్రయించి ఉసురు తీసుకుంటున్నారు. ప్రత్యేక రాష్ట్రంలో కూడా రైతు ఆత్మహత్యలు ఆగక పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది.

● అప్పు తీర్చే మార్గం లేకనే..

తాంసి మండల కేంద్రానికి చెందిన యువ కౌలు రైతు అప్పు తీర్చే మార్గం లేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బట్టుచిన్నరాజన్న(33) అనే రైతు గత కొద్ది కాలంగా అప్పుల ఊబిలో కూరుకు పోయాడు. తల్లిదండ్రుల పేరున భూమి ఉనప్పటికీ ఆ భూమిని తాను కౌలుకు తీసుకుంటూ మొత్తం 9ఎకరాలలో సాగు చేశాడు. అయితే గతేడు పంటలు సరిగా పండక పోగా గిట్టుబాటు ధరలు కూడా దక్కలేదు. అలాగే ఈయేడూ పంట పండుతుందో? లేదోనన్న ఆవేదనతో గత కొద్ది రోజుల నుంచి మదన పడ్డాడు. చేసిన అప్పులు తీరుతాయో? లేదోనన్న బెంగతో పంటలకు పిచికారి చేసేందుకు తెచ్చుకున్న పురుగుల మందునే తాగి ప్రాణాలు వదిలాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక, కన్న వారికి, కట్టుకున్న భార్యకు తన ముఖం చూపే ధైర్యం చాలక తనువు చాలించాడు. అందరి రైతుల మాదిరిగానే బట్టుచిన్న రాజన్న సోయా పత్తి పంటలను సాగు చేశాడు. గత నెల రోజులుగా చినుకుల జాడ లేక పోవడంతో వాడుతున్న పంటలను చూసి పెట్టుబడీ చేతికి రావన్న బెంగతో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

● 2014-17 సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు..

సంవత్సరం	అధికారికంగా రైతుల సంఖ్య	అనాధికారికంగా	పరిహారం పొందిన రైతుకుటుంబాలు
2014లో	45 మంది	73 మంది	17మందికి
2015లో	50 మంది	101మంది	34 మందికి
2016లో	26 మంది	67 మంది	14 మంది
2017లో	ప్రకటించలేదు	20 మంది	దరఖాస్తులు పెండింగ్

● దిగుబడి రాదన్న బెంగతో..

అప్పు అధికమై బతుకు భారమై తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మొట్టె మల్లయ్య(50) అనే రైతు కొనేళ్ల నుంచి తనకున్న వ్యవసాయ పొలంతోపాటు మరికొంత భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం సాగు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గత రబీలో వేరుశనగ పంటను సాగు చేసినప్పటికీ అనుకున్న స్థాయిలో దిగుబడి రాలేదు. దీంతో అప్పులు అధికమయ్యాయి. ఈయేడు తన వ్యవసాయ పొలంతో పాటు కౌలు పొలంలో పంటలను సాగు చేశాడు. గతేడు అప్పులకు ఈ యేడు పెట్టిన పెట్టుబడులు అధికం కావడంతో మనస్థాపానికి గురై ప్రతీరోజు కుటుంబ సభ్యులతో చర్చిస్తూ లోలోన కుమిలి పోయేవాడు. ఎలాగైనా పంటలు పండించి అప్పులు తీర్చుదామనుకున్న వాతావరణం అనుకూలించక పోవడంతో అతలాకుతలమయ్యాడు. దీంతో కుటుంబ సభ్యులకు దూరమయ్యాడు.

● పెద్దదిక్కును కోల్పోతున్న కుటుంబాలు

అప్పటి వరకు దీమాగా ఉన్న ఆ రైతు కుటుంబాలు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోవడంతో అనాథలుగా మారుతున్నాయి. ప్రధానంగా సాగులో నష్టాలు, కుటుంబ పోషణ భారమవడంతోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తొందర పాటు ఆలోచనలతో నిండు నూరేళ్ల జీవితాన్ని బలవంతంగా ఉసురు తీస్తున్నారు. తనను నమ్ముకున్న కుటుంబం ఏమై పోతుందోనన్న ఆలోచన లేక పోవడంతో బాధిత కుటుంబాలు భజారున పడుతున్నాయి.ఆత్మహత్య చేసుకున్న చేసిన అప్పులు మాత్రం తీరడం లేవు. మోయలేనంత అప్పుల భారం పడడంతో మహిళలు సైతం మానసిక ఒత్తిళ్లకు గురవుతూ భయంకర వ్యాధుల భారీన పడుతున్నారు. ప్రభుత్వం అందించే నష్ట పరిహారం ఏళ్ల తరబడి అందక పోవడంతో అపన్నహస్తం కోసం బాధిత కుటుంబాలు ఎదురు చూస్తున్నాయి. కానీ, ప్రభుత్వం పరిహారం అందించడంలో నిండు నిర్లక్ష్యాన్ని చూపుతోంది. సరైన ఆధారాలు లేవంటూ రైతు కుటుంబాలకు మొండి చేయే చూపుతోంది. పరిహారం పెంచిన సకాలంలో పరిహారం చేతికి అందక అన్నదాతల కుటుంబాలు ఆందోళనకు గురవుతున్నాయి.

● ఆత్మహత్యల నివారణకు చర్యలేవీ?

- సంగెపు బొర్రన్న, రైతు ఆత్మహత్యల నివారణ కమిటీ జిల్లా అధ్యక్షుడు, ఆదిలాబాద్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జిల్లాలో రైతు ఆత్మహత్యలు ఆగడం లేదు. ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టక పోవడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలోనే బలవన్మరణాలను పాల్పడుతున్నారు.ఆపదలో ఉన్న రైతులను గుర్తించి ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. రైతుల్లో అవగాహన కల్పించాల్సిన కార్యక్రమాలు కూడా చేపట్టడం లేదు. తీరా రైతు ప్రాణాలు గాలిలో కలిసిన ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవడంలో ఆలస్యమే జరుగుతోంది.

(- ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

మన ఆసుపత్రుల్లో మహారాష్ట్ర వాసులు

● ఆకర్షిస్తున్న కేసీఆర్ కిట్లు ● పెరుగుతున్న ప్రసవాల సంఖ్య ● వసతుల కల్పనతోనే సర్కార్ వైద్యం వైపు ఆసక్తి



బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన రోగులు

బోథ్: ఆడపిల్లలు ఆసుపత్రిలో జన్మిస్తే రూ.12 వేలు, మగ పిల్లవాడు జన్మిస్తే రూ.11 వేలు రాష్ట్ర ప్రభుత్వ పరంగా కేసీఆర్ కిట్స్‌లో భాగంగా అంది స్తుండడంతో తెలంగాణలోని ఆసుపత్రుల్లో ప్రస వాల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. తల్లి బి డ్డల సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం తెలంగాణ జిల్లాలోని పేదలకు ఎంతో ఉ పయోగపడుతోంది. కొత్తగా పెళ్లైన జంటలు ఉ పాధి కోసం మహారాష్ట్ర సరహద్దులోని గ్రామాల నుంచి తెలంగాణ రాష్ట్రంలోని సరిహద్దుల్లోని గ్రా మాలకు వలస వచ్చి వివిధ రకాలుగా ఉపాధి పొందుతున్నారు. అయితే వీరంతా తెలంగాణ రా ష్ట్రంలోని జీవిస్తున్నట్లుగా గుర్తింపు పొందేలా ఆ ధార్ కార్డులను మార్పుకుంటున్నారు. దీంతో వా రికి ప్రభుత్వ పరంగా ఉపయోగపడే వైద్య సే వలు అందుతున్నాయి. ముఖ్యంగా మహా రాష్ట్రలో ని పేదలు స్థానిక ఆసుపత్రుల్లో ప్రసవాలు అ య్యేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. జిల్లాలోని 14 పీహెచ్‌సీలుండగా సైదపూర్, బేల, జైనథ్, తా ంసి, తలమడుగు, గిమ్మ, భీంపూర్, ఇచ్చోడ, నర్నా పూర్(టి), గుడిహత్నూర్, నేరడిగొండ, సొనాల, బోథ్‌లలోని ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరు గుతోంది. గర్భం దాల్చినప్పటి నుంచి ప్రసవం అయ్యేంత వరకు ఆయా ఆసుపత్రుల పరిధిలోని ఏఎన్ఎంలు గర్భిణులకు పలు సూచనలు సలహా లు ఇస్తున్నారు. పథకం అమలైన నాటి నుంచి ఏప్రిల్, మే, జూన్ నెలలో 2384 మంది గర్భి ణులు తమ పేర్లను నమోదు చేసుకోగా 1751 ప్రసవాలు జరిగాయి. ఆసుపత్రుల్లో ప్రసవానికి మెరుగైన సేవలతోపాటు కేసీఆర్ కిట్ల ప్రభావం అధికంగా ఉందని డాక్టర్లు పేర్కొంటున్నారు.

మెరుగైన సేవలందిస్తున్నాం..

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాత సౌకర్యాలు కల్పించడంతో ప్రైవేట్ ఆసుపత్రులతో పోటీ ప డి వైద్యం అందిస్తున్నాయి. ఫలితంగా ఆసుప త్రుల్లో వైద్యం కోసం రోగులు క్యూ కడుతున్నా రు. మండల కేంద్రంలోని బోథ్ ఆసుపత్రిలో ప్ర తీ రోజు అధిక సంఖ్యలో ఔట్ పేషంట్లు వస్తున్నారు. ప్రభుత్వ పరంగా సకాలంలో వైద్యం అందివ్వడం జరుగుతుందన్నారు.

- డాక్టర్ సూరత్, బోథ్



ఆదిలాబాద్‌లో జేబు దొంగ అరెస్ట్



దొంగ అరెస్టును చూపుతున్న పోలీసులు (కుడి నుంచి రెండో వ్యక్తి)

ఆదిలాబాద్‌టౌన్: గత 15 సంవత్సరాల క్రితం కనబడకుండా పోయిన జేబు దొంగను వన్ టౌన్, సీసీఎస్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ సీఐ సురేష్ జేబు దొంగను అరెస్టు చేసిన వివరాలను వెల్లడించారు. ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాస్ ప్రవేశపెట్టిన చక్రవ్యూహాన్ని వినియోగించడంతో దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్తులు సులువుగా పట్టుబడు తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే గత నెల 23న నటరాజ్ సినిమా థియేటర్‌లో మహారాష్ట్రకు చెందిన మహ్మద్ ఘౌస్ నిద్రపోతున్న సమయంలో జేబును కత్తిరించి రూ.లక్షా 5 వేలను జిల్లా కేంద్రానికి చెందిన షేక్ అమీన్ దొంగిలించాడన్నారు. దొంగతనం చేసినట్లు నిర్ధారించుకున్న తాము వెంటనే తాటిగూడలోని షేక్ అమీన్ ఇంటికి వెళ్లి విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. ఇతని వద్ద నుంచి దొంగతనం చేసిన డబ్బులతో కొనుగోలు చేసిన రూ. 37 వేల బంగారు ఆభరణాలు, రూ.6,500 విలువగల వెండి పట్టగొలుసులు, రూ. 25 వేల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. అనంతరం సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పకడ్బందీగా సీసీఎస్ డీఎస్పీ కె.నర్సింహారెడ్డి, ఆదిలాబాద్ డీఎస్పీ లక్ష్మీనారాయణ సూచనలతో జేబు దొంగను పట్టుకోవడం జరిగిందన్నారు.ఆ వస్తువులను కోర్టు ఆదేశాల మేరకు బాధితునికి అందజేస్తామన్నారు. అనంతరం నిందితున్ని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన సిరాజ్‌ఖాన్, మంగళ్‌సింగ్, లక్ష్మణ్, వెంకటస్వామి, రమణ, రమేష్‌లను జిల్లా ఎస్పీ అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్ మృతి

కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎస్పీ



మృతదేహానికి నివాళులర్పిస్తున్న పోలీసు సిబ్బంది, గ్రామస్థులు

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ రెండో పట్టణ కానిస్టేబుల్ రాథోడ్ వసంత్ రావు(48)శనివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ డివిజన్ హస్నాపూర్ గ్రామం శంకర్‌నాయక్ తాండకు చెందిన ఆయన 1990 సంవత్సరంలో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. విధులు ముగించుకొని తన స్వగ్రామం కు బైక్‌పై వస్తుండగా దేవాపూర్ చెక్‌పోస్టు వద్ద బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో తీవ్ర గాయాలయిన కానిస్టేబుల్ రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అర్ధరాత్రి 11 గంటల సమయంలో మృతి చెందాడు. వెంటనే పట్టణ సీఐ వి.సురేష్ రిమ్స్ ఆసుపత్రికి వచ్చి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో తెలుపగా వెంటనే స్పందించిన ఎస్పీ ఎం.శ్రీనివాస్ హుటాహుటిన రిమ్స్ ఆసుపత్రికి చేరుకొని కానిస్టేబుల్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లుకు ఆదేశించారు. ఆదివారం అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల, వెంకటేశ్వర్లు, తన ప్రతినిధులు శివాజీ చౌహాన్, గిన్నెల సత్యానా రాయణ, కె.అడెల్లు, ఎస్.మనోహర్, ఎస్‌కె తాజోద్దీన్‌లతో కలిసి అంత్యక్రియలు నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి



మృతి చెందిన భీంరావ్

గుడిహత్నూర్: ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంలోని సీతా గొంది గ్రామ సమీపంలోని ఆగిఉన్న టిప్పర్‌ను బైక్ ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయలయ్యాయి. స్థానిక ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. తలమడుగు మండలం భరంపూర్ పంచాయతీలోని నందిగామ గ్రామానికి చెందిన పెందర్ భీం రావ్, జగ్గేరావ్, ప్రవీన్‌లు బైక్‌పై సీతాగొంది గ్రామం వైపు నుంచి ఆదిలాబాద్‌కు వెళ్తుండగా రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొట్టారు. ఈ సంఘటనలో పెందూర్ భీంరావ్ (45) అక్కడికక్కడే మృతి చెందగా జగ్గేరావ్, ప్రవీన్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ కూలీ మృతి



మృతి చెందిన గంగయ్య

ఇచ్చోడ: ఇతరుల పంట చేనులో పత్తికి క్రిమిసంహారక మందు పిచికారి చేసేందుకు గాలి గంగయ్య (40) అనే వ్యక్తి వెళ్లాడు. అనంతరం అస్వస్థకు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్సై డి.మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 16న ఆడే గ్రామంలోని ఓ రైతు వద్దకు కూలీగా పత్తి పంటకు పురుగుల మందు పిచికారి చేయడానికి వెళ్లాడు. ఇంట్లో సాయంత్రం వేళల్లో వాంతులు కావడంతో స్థానిక ఆరోగ్య కేంద్రంలో కుటుంబీకులు చికిత్స చేయించారు. శనివారం అర్ధరాత్రి మళ్లి వాంతులు అధికమవడంతో ఆదిలాబాద్ రిమ్స్‌కి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.

వర్షానికి కూలిన ఇల్లు

పెంబి : శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని మందపెల్లి గ్రామంలో తలారి రా జశేఖర్‌కు చెందిన ఇల్లు కూలింది. సమయానికి ఇంట్లో ఎవరూ లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది.

గోడ కూలి వ్యక్తికి తీవ్ర గాయాలు

నర్సాపూర్ (జి) : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని నిర్మల్ జిల్లా కస్లీ గ్రామంలో గోర్ల నడిపి చిన్నయ్య ఇంటి గోడ ఒక్కసారిగా కూలడంతో తీవ్ర గాయలయ్యాయి. దీంతో ఇది గమనించిన స్థానికులు ఆయనను స్థానిక ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు.

ఆంధ్రజ్యోతి
బోథ్
ఆదిలాబాద్ । సోమవారం 21 ఆగస్టు 2017

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

నేరడిగొండ: ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును కుంటాల గ్రామానికి చెందిన తులిసి బాయికి బోథ్ ఎమ్మెల్యే రాథోడ్‌బాపురావు సోమవారం అందజేశారు. గత కొన్ని రో జులుగా ఆమె అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆమెకు చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.11వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు.

ఢిల్లీ ధర్నాకు తరలిన జేఏసీ నాయకులు

బోథ్: హైదరాబాద్‌లోని గాంధీ పార్కు వద్ద ధర్నాచౌక్‌ను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో అందుకు నిరసనగా ఈనెల 21,22,23 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి బోథ్‌కు చెందిన టీజేఏసీ నాయకులతోపాటు తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు రావుల శంకర్ ఢిల్లీకి తరలివెళ్లారు. ఈయనతోపాటు టీజేఏసీ నాయకులు దర్శనం దేవేందర్, దుర్గం రాజేశ్వర్, శ్యామల ప్రశాంత్, బాలశంకర్, కృష్ణ, గొండ గోవర్ధన్, దొంతుల ప్రవీణ్, హనుమంత్, రాంచందర్, తదితరులున్నారు.

'కార్మికులకు డబల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న గాజంగుల రాజు

బజార్‌హత్నూర్: బీడీలు చేసే ప్రతీ కార్మికురాలికి ప్రభుత్వం పెన్షన్‌లను అందజేయాలని, డబుల్ బెడ్ రూం ఇళ్లను కేటాయించాలని రాష్ట్ర కార్యదర్శి గాజంగుల రాజు అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరైన మాట్లాడుడారు. 60 ఏళ్లు నిండిన కార్మికులకు పెన్షన్ అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సాంభశివరావు, మనోజ్, ఆశన్న, ఉస్మాన్, రుక్మిణి, మండల కార్యవర్గ సభ్యులు గంగారాం, నాందెవ్, శ్యాంరావ్, రాజు, హనుమంత్, సతీష్, రవీ, నివర్తి, దేవిదాస్‌లు పాల్గొన్నారు.

బోథ్ పోలీసుల వినూత్న ప్రచారం



ప్రధాన కూడళ్ల వద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

బోథ్: వాహనాలు నడిపే వారు సరైన జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రాణాలకు ముప్పు ఉండదని బోథ్ సీఐ జయరాం నాయక్, ఎస్సై శ్రీనివాస్‌లు పేర్కొన్నారు. ఆదివారం బోథ్ మండల కేంద్రంలోని ప్రధాన కూడళ్లలో వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వినూత్న ప్రచారం చేస్తున్నారు. పలు కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అంతేగాకా పట్టణంలోని ప్రజలతో మోటర్ వెహికిల్ చట్టల గురించి అవగాహన కల్పిస్తున్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని వాహనాలను ఇస్తే పిల్లలపై, తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని వివరించారు. 21 సంవత్సరాల లోపు వయస్సున వారికి మద్యం అమ్మితే బార్లు, వైన్స్ షాపు ఓనర్లపై కేసులు పెడుతామన్నారు. ప్రతి యేడాది ఒక లక్షా 50 వేల మంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయన్నారు. పోలీసులు చేస్తున్న ప్రచారంతో వాహనాదారుల్లో, ప్రజల్లో మార్పు వచ్చే అవకాశాలున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిల్లా ఎస్పీ, ఏఎస్పీ, డీఎస్పీల ఆదేశాల మేరకు ఈ విధమైన ప్రచారాన్ని చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

'పొలాల పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి'

తాంసి: రైతులు ఎంతో ఆధరించే పండుగలలో ఒక్కటైన పొలాల పండుగను ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తాంసి ఎస్సై రాజు కోరారు. ఆదివారం ఆయా గ్రామాలకు చెందిన రైతులు, ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సోమవారం నిర్వహించే ఈ పండుగలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రజలు సహకరించాలని కోరారు. మండలంలోని 9 గ్రామ పంచాయతీ పరిధిలలో గల అన్ని గ్రామాలలో కూడా ఈ పొలాల పండుగకు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి సమస్య తలెత్తిన సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఇందులో ఏఎస్సై గంగాధర్, సిబ్బంది జనార్ధన్‌రెడ్డి, అశోక్, సంతోష్, తెలంగ్‌రావ్, మినుు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

పండ్ల తోటలలో ప్రత్యామ్నాయ పంట

- ఎర్రచందనం, శ్రీగంథం మొక్కల పెంపకం
- ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉద్యోగి

బోథ్: మండల కేంద్రానికి చెందిన సంతోష్ వ్యవసాయ శాఖలో ఏఈవోగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే తనకున్న వ్యవసాయ భూమిలోని పండ్లతోటలో పత్తి, సోయాబిన్ పంటలను ప్రత్యామ్నాయ పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. అంతర పంటలను సాగు చేస్తూనే ఫలవృక్షాలను పెంచుతున్నాడు. ఆశించినంత లాభం మొదట్లో రాదని ఐదేళ్ల తర్వాత ఫలవృక్షాలతో అధిక లాభం వస్తుందని తెలిపాడు. తూర్పు గోదావరి జిల్లా నుంచి హైబ్రిడ్ పండ్ల చెట్లను తీసుకువచ్చి పెంచుతున్నాడు. అంతే కాకుండా సేంద్రీయ వ్యవసాయంతో పంటలను సాగు చేస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా ప్రాంతంలోని నర్సరీలలో అక్కడి నర్సరీల యజమానులు పుట్టమట్టితో నింపిన కవర్లలో మొక్కలను పెంచుతారని దీంతో సేంద్రీయ ఎరువుల కంటే మట్టిలో పోషకాలుంటాయని తెలిపారు. ఫలితంగా మొక్కలునాటిన వాటి చుట్టూ గడ్డి పెరుగదని తెలిపారు. తన పొలంలో 250 మామిడి, 1000 టేకు, 150 ఏపిల్‌బేర్, 1000 జామా, 160 నిమ్మ, 10 అల్లనేరేడు, సపోట వంటి ఫల వృక్షాలతోపాటు అధిక ఆదాయం ఇచ్చే ఎర్రచందనం 40, శ్రీగంథం మొక్కలను పెంచుతున్నామన్నారు.



పండ్ల తోటలో సాగు చేస్తున్న పత్తి

- డెమోగా ఇక్కడే చూడవచ్చు..

పంటలపై అవగాహన కల్గించేందుకు రైతు లను ఎక్కడికో తీసుకెళ్లే బదులు బోథ్ పరిసర ప్రాంతాల రైతులు తన పొలంలో వివిధ రకాల పంటలను పరిశీలించవచ్చన్నారు. ఏ పంటను ఏ విధంగా సాగు చేయాలనే విధానాన్ని తనను సంప్రదిస్తే వివరిస్తానని తెలిపారు. 5 సంవత్సరాల కాలం పాటు రైతులు ఓపికగా ఉంటే లాభాలను అర్జించ వచ్చన్నారు.

- ఏఈవో సంతోష్ (రైతు)

రాజీవ్‌గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం

నేరడిగొండ: దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాదవ్ అనిల్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ యువజన సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర ప టానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సాబ్లెనానకసింగ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు సద్దాం, నాయకులు రాజశేఖర్‌రెడ్డి, ప్రతాప్‌సింగ్, లచ్చన్న, సాబిర్, అజార్, ఎజాజ్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

బోథ్‌లో..

బోథ్: దివగత ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చూపించిన బాటులో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు నడవాలని బోథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లేపూల సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. ఇందులో మాజీ జడ్పీటీసీ సంటెన్న, నాయకులు శ్రీధర్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, ముత్యాలు, కుంట రాములు, మీడియా కోఆ ర్డినేటర్ వి.గిరిష్, తదితరులు పాల్గొన్నారు.


పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

గుడిహత్నూర్‌లో..


గుడిహత్నూర్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

గుడిహత్నూర్: భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుమల్‌గౌడ్ మన్నూర్ సహకార సంఘ చైర్మన్ వెంకట్రావ్, డీసీసీబీ డైరెక్టర్ బేర దేవన్న, నాయకులు అంకతి రవీందర్, జాదవ్ భీంరావ్, దోమకొండ సుధాకర్, తెలంగే మాధవ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్ష

నేరడిగొండ: మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాల్లో 233 మంది ని రక్షరాస్యులు హాజరై పరీక్షలు రాశారు. సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ రవీందర్ ఆయా గ్రామాల్లోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. సాక్షరభారత్ గ్రామ కో ఆర్డినేటర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఇన్విజిలెటర్‌లుగా వ్యవహరించి పరీక్షలను నిర్వహించారు.

బోథ్‌లో..

బోథ్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం సాక్షరభారతీలో చదివే వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. మండలం మొత్తం 262 మంది వయోజనులు పరీక్షలు రాయడం జరిగిందని మండల కోఆర్డినేటర్ పంద్రం శంకర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు.

తాంసిలో..

తాంసి: తాంసి, భీంపూర్ మండలాల్లోని ఆయాగ్రామాలలో సాక్షరభారత్ (వయోజన) పరీక్షలను నిర్వహించారు. రెండు మండలాల్లోని 23 గ్రామ పంచాయతీలలో ఈ పరీక్షలను నిర్వహించినట్లు కోఆర్డినేటర్ తిప్ప సంతోష్ తెలిపారు. ప్రతీ గ్రామంలో 18 నుంచి 23 మంది వయోజనులు పరీక్షలు రాయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష కేంద్రాలను ఎంపీడీవవో భూమయ్య, అధికారులు పర్యవేక్షించారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని కో ఆర్డినేటర్ తెలిపారు. వీటి ఫలితాలను త్వరలోనే వెల్లడిస్తామని పేర్కొన్నారు.


నిపాని గ్రామంలో పరీక్ష రాస్తున్న వయోజనులు

వడ్గావ్‌లో హరితహారం


వడ్గావ్‌లో మొక్కలు నాటుతున్న నాయకులు

తాంసి: భీంపూర్ మండలంలోని వడ్గావ్ గ్రామంలో ఆదివారం ఇంటింటికీ మొక్కలు నాటారు. ఎంపీటీసీ అమృత్‌రావ్, సర్పంచ్ మాణిక్‌రావ్‌ల సమక్షంలో ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ మొక్కలు నాటాలని గ్రామస్థులకు సూచించా రు. చెట్లు పెంచినప్పుడే వాతావరణంలో కాలుష్యాన్ని కాపాడిన వారవుతామని అన్నారు. చెట్లులేకుంటే సకాలంలో వర్షాలు కురియడం లేదన్నారు. పెంచడమే కాకుండా వాటిని సంరక్షించాలన్నారు.

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్షలు

తలమడుగు: మండలంలో ఆదివారం నిర్వహించిన సాక్షరభారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ఆయా గ్రామపంచాయతీ, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ పరీక్షలను నిర్వహించడం జరిగిందని సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ గాజుల సాంబశివ్ తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. ఆదివారం నిర్వహించిన పరీక్షల్లో దాదాపు 250 మంది పరీక్షలకు హాజరయ్యారన్నారు.

ఘనంగా సత్యసాయి ట్రస్టు వార్షికోత్సవం



సత్యసాయి చిత్రపటానికి పూజలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్‌టౌన్: స్థానిక రిమ్స్‌ప్రధాన ఆసుపత్రికి వచ్చే రోగులకు, రోగి బంధువులకు అన్నదానం చేసే క్రమంలో ఏర్పడిన శ్రీసత్యసాయి నిత్యాన్నదాన ట్రస్టు 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అశోక్, రమా దంపతులు సత్యసాయి చిత్రపటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిమ్స్‌కు వచ్చిన నిరుపేద, అన్ని వర్గాల ప్రజలకు ఉచితంగా అన్నదానం నిర్వహించారు. ఇందులో ట్రస్టు సభ్యులు విలాస్, తదితరులు పాల్గొన్నారు.

అన్నబావుసాఠే జయంతి పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న అసోసియేషన్ నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: భారతీయ సాహిత్య సామ్రాట్ అన్నబావుసాఠే 97వ జయంతి పోస్టర్లను ఆదివారం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళిత బహుజన పీడిత సహోదరుడు, దేశంలోని వేలాది పీడిత జనులను క్రాంతి పథంలో నడిపించిన మహోన్నత వ్యక్తి అన్నబావుసాఠే అని కొనియాడారు. ఆయన 97వ జయంతిని జిల్లాకేంద్రంలోని అన్నబావుసాఠే చౌక్‌లో ఈనెల 27న నిర్వహించనున్నట్లు తె లిపారు. దీనికి రాష్ట్ర మంత్రి జోగురామన్న ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అ. ధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ, అన్నబావుసాఠే అసోసియేషన్ జి ల్లా అధ్యక్షుడు కాంబ్లే నాందేవ్‌లు హాజరవుతారని తెలిపారు.

సెమిస్టర్ విధానం అమలు

ఆదిలాబాద్‌టౌన్: విజ్ఞానంతోపాటు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఈ విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు విద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ జి.ఎల్లయ్య తెలిపారు. ఆదివారం కళాశాలలోని యూనివర్సిటీ అధ్యాయన కేంద్రం కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన విధానంతో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అధ్యాయన కేంద్రానికి చెందిన అకాడమిక్ కౌన్సలర్లకు చాయిస్ బెస్ట్‌క్రెడిట్ సిస్టంగ్ గురించి వివరించేందుకు ఈ సదస్సును ఏర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్ జారీ చేసిన ఉత్తర్వుల మేరకు అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సెమిస్టర్ విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టులను ఎంచుకోవాలన్నారు.

నేడే పొలాల అమావాస్య

- బసవన్నలకు పూజ సామగ్రిని కొనుగోలు చేసిన రైతన్నలు
- మార్కెట్లో రైతుల సందడి



ఎడ్లకు, పూజ సామగ్రిని కొనుగోలు చేస్తున్న రైతులు



మోతుకాకులను కొనుగోలు చేస్తున్న దృశ్యం

ఆదిలాబాద్‌టౌన్: నెల రోజుల శ్రావణ మాసం ముగింపు రోజున వచ్చే పొలాల పండుగను రైతులు నేడు ఘనంగా జరుపుకోనున్నారు. సంవత్సరంలో ఒక సారి వచ్చే ఈ పండుగ రోజున అత్యంత పవిత్రంగా ఒక రోజు ముందుగానే బసవన్నలను వాగులో, వంకల్లో శుభ్రంగా కడిగి పొలాల అమవాస్య రోజున ప్రత్యేకంగా పూజిస్తారు. ఉదయం, సాయంత్రం ప్రతీ గ్రామంలో పొలాల పండుగను పురస్కరించుకొని బసవన్నలను ప్రత్యేకంగా అలంకరించి హనుమాన్ దేవాలయాల నుంచి ఊరి పోచమ్మల వరకు ఊరేగిస్తారు. బసవన్నలకు, తమకు ఎటువంటి కష్టాలు రాకుండా శివుడు కాపాడాలని మొక్కులు తీర్చుకుంటారు. ఇటు ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని పూజా సామగ్రిని కొనుగోలు చేసేందుకు రైతులు అధిక సంఖ్యలో జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి పట్టణానికి రావడంతో మార్కెట్లన్ని సందడిగా మారాయి. రైతన్నలు బసవన్నలను పూజించేందుకు అందంగా తీర్చిదిద్దాలని, కొత్త కొత్త వస్తువులను కొనుగోలు చేశారు.

బజార్‌హత్నూర్: మండలంలోని అన్ని గ్రామాలలోని రైతుల కుటుంబంలో పొలాల అమావాస్య పండుగ వాతావరణం సంతరించుకుంది. సోమవారం నిర్వహించుకునే పొలాల అమావాస్య పండుగకు ఒక రోజు ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. అన్ని గ్రామాలలోని దేవాలయాలను ప్రత్యేక అలంకరణతో అందంగా తీర్చిదిద్దారు. రైతులు కాడెడ్లను అలంకరించారు. ఎద్దుల కొమ్ములకు వేయడానికి రంగు రంగుల వార్నిష్‌లను కొనుగోలు చేసి సమకూర్చుకున్నారు.

రాజీవ్‌గాంధీతోనే దేశంలో సాంకేతిక పరిజ్ఞానం



నివాళులర్పిస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, నాయకులు



బేలలో రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత

ఆదిలాబాద్‌టౌన్: దేశంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వలనే ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానం అమలులోకి వచ్చిందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆమె నివాసంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పార్టీ కార్యకర్తలతో కలిసి పూల మాల వేసి నివాలర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు. అంతేకాకుండా రాజీవ్ గాంధీ ఎంతో ధైర్య సహసాలు గల వ్యక్తి అని ఆయన ధైర్య సహసాలే ప్రజలకు ఎన్నో నూతన సంస్కరణలు, ఐటీ రంగానికి పునాదులు వేశారని గుర్తు చేశారు. ఇందులో నాయకులు ఆశన్న, సతీష్‌రావ్, జైపాల్, భూమన్న, రాజేశ్వర్, సంతోష్, నాయిని సుదర్శన్, మధూకర్, సంపెర్ల అడెల్లు, మండల నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి రాంచంద్రారెడ్డి నివాసంలో పార్టీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను, ప్రజల కోసం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. ఇందులో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్‌రెడ్డి, సుకేందర్, అంబకంటి అశోక్, రమేష్, యాసం నర్సింగ్, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు వైసంజయ్ రెడ్డి, సైద్‌ఖాన్, కల్చప్‌రెడ్డి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బేలలో..

బేల: మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి జడ్పీటీసీ సభ్యులు రాందాస్ నాక్లే, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫైజుల్లాఖాన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందులో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ వాంకాడే, సంజయ్ గుండావార్, బాపురావ్, మల్లారెడ్డి, పొచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెబుతాం'

ఆదిలాబాద్‌టౌన్: దళితులు, గిరిజనులు, మైనార్టీలు, వెనుకబడిన తరగతులు దేశంలోని అనేక ఇబ్బందులెదుర్కొంటున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని వీటికి భవిష్యత్తులో సరైన గుణపాఠం చెప్పాలని ఈ నెల 24న టీమాస్ ఫోరం ఆవిర్భావ సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఫోరం సమన్వయ కర్త డి.మల్లేష్ తెలిపారు. ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాటాల ఫలితంగా వచ్చిన రిజర్వేషన్‌లు ప్రజాస్వామ్య హక్కులు ఈ ప్రభుత్వాల పాలనలో అనుగదొక్కబడుతున్నాయని మండిపడ్డారు. సామాజిక న్యాయం చేస్తున్నామంటూనే మరో పక్క దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయన్నారు. ఈ తదితర అంశాలపై చర్చిస్తామన్నారు. దీనిని ముఖ్యఅతిథిగా ఫోరం రాష్ట్ర నాయకులు జాన్‌వెల్సి హాజరవుతారని పేర్కొన్నారు. ఇందులో మయూరిఖాన్, మసిహుల్లాఖాన్, కిరణ్, అశోక్, లింగాల చిన్నన్న, సంతోష్, పూసం సచిన్, ఫోరం నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డి.మల్లేష్

ముంచెత్తిన ముసురు వర్షం

● జిల్లాలో కురిసిన వర్షంతో దెబ్బతిన్న పంటలు
● పరవళ్లు తొక్కిన కుంటాల, పొచ్చెర జలపాతాలు..

(ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్)

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వరద నీటితో పంట పొలాలను ముంచెత్తుతున్నాయి. ఆదివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లాయి. నేరడిగొండ మండలంలో అత్యధికంగా 160.4మి.మీల వర్షాపాతం నమోదు కాగా తాంసి మండలంలో 26.4 మి.మీల అత్యల్ప వర్షాపాతంగా నమోదైం ది. అలాగే జైనథ్ మండలంలో 48.2, బేల మండలం లో 28.2, నార్నూర్ మండలంలో 56.4, ఇంద్రవెల్లిలో 7 3.2, గుడిహత్నూర్‌లో 44.2, ఆదిలాబాద్ అర్బన్ 35.6, తాంసి 26.4, తలమడుగు 43.0, బజార్‌హత్నూర్ 47.2, బోథ్ 96.2, ఇచ్చోడ 48.2, ఉట్నూర్ 92.2మి.మీల వర్షాపాతం కురిసింది. కాగా జిల్లాలో ప్రధాన ప్రాజెక్టులుగా చెప్పుకునే సాత్నాల, మత్తడి వాగు ప్రాజెక్టుల్లోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ఆదివారం సాయంత్రం వరకు మత్తడి వాగు నీటి మట్టం 276.1 మీటర్లకు చే రుకుంది. కాగా ఎగువ ప్రాంతం నుంచి 60 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. సాత్నాల ప్రా జెక్టు నీటి మట్టం 282.10 మీటర్లకు చేరుకోగా ఎగువ ప్రాంతం నుంచి 700.43 క్యూసెక్కుల వరద నీరు వ స్తుంది. భారీ వర్షాలకు కుంటాల, పొచ్చెర జలపాతా లు వరద నీటితో పరవళ్లు తొక్కుతున్నాయి. ఆదివారం సెలవు దినం కావడంతో ఈ జలపాతాలకు సందర్శకు ల తాకిడి పెరిగింది. అలాగే కుంటలు, చెరువుల్లోకి వ రద నీరు చేరుతుండటంతో జలకళను సంతరించుకు ంటున్నాయి. జిల్లాలో నేరడిగొండ మండలంలోనే అత్యధికంగా వర్షాపాతం నమోదు కావడంతో వాగులు పొ ంగి పొర్లి పంటలు దెబ్బతిన్నాయి. అలాగే కుంటాల గ్రామంలో ఆదివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి రెండు ఇండ్లు ధ్వంసమయ్యాయి. రాత్రి ఒకే సారి వరద నీరు ఇంట్లో చేరడంతో ఆడే ప్రేంసింగ్, ఆడే వసంత్‌రావులు గమనించి ఇంట్లో నిద్రిస్తున్న భార్య, పిల్లలతో బయటకి వెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. కాగా ప్రేంసింగ్ ఇళ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో వసంత్‌రావ్ ఇళ్లు పాక్షికంగా దెబ్బతింది. ఇద్దరి ఇంట్లో ఉన్న నిత్యవసర వస్తువులతో పాటు బట్టలు తదితర వస్తువులు పూర్తిగా వర్షానికి తడిసి పోయాయి. సంబంధిత అధికారులు బాధిత కుటుంబాలను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు. అయితే ఇన్నాళ్ల వర్షాభావ పరిస్థితులతో తీవ్ర ఆందోళనకు గురైన అన్నదాతలకు కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగుపై ఆశలు చిగురింప చేస్తున్నాయి.


కుంటాలలో వర్షానికి కూలిన ఇళ్లు


పరవళ్లు తొక్కుతున్న కుంటాల జలపాతం

గ్రామాల సమగ్రాభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

● మంత్రి జోగు రామన్న


జైనథ్: రాష్ట్రంలోని గ్రామాల సమగ్రాభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న స్పష్టం చేశారు. ఆదివారం మండలంలోని అడ గ్రామంలో యాదవులకు 28 యూనిట్ల గొర్రెలను అందజేశారు. కంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్‌తో నిర్మించిన జీపీ భవనాన్ని, పార్డీ(బి)లో రూ.6.50 లక్షల వ్యయంతో నిర్మించే అంగన్‌వాడీ భవనంతో పాటు ఐటీడీఏ నిధులైన రూ. 1.45 కోట్ల వ్యయంతో కంట నుంచి పార్డీ(బి) వరకు నిర్మించే రోడ్డు పనులను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి రామన్న మాట్లాడుతూ అన్ని గ్రామాలకు అన్ని మౌళిక సౌకర్యాలను కల్పిస్తామన్నారు. కులవృత్తులను ఆర్థికంగా ఆదుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు వంద శాతం రుణమాఫీ చేయడంతో పాటు వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరంకు రూ.4వేలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పాడి పరిశ్రమ సంస్థ చైర్మన్ లోకభూమారెడ్డి, ఐసీడీఎస్ రాష్ట్ర డైరెక్టర్ కస్తాల ప్రేమల, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్. మనోహర్‌రావు, జెడ్పీటీసీ పి. ఆశారాణిదేవన్న, ఎంపీపీ టి.శోభచంద్రయ్య, జైనథ్ తహసీల్దార్ బి.ప్రభాకర్, ఎంపీడీవో దుర్గం శంకర్, అధికారులు, నాయకులు పాల్గొన్నారు


గొర్రెలను పంపిణీ చేస్తున్న మంత్రి

పంటల సాగుపై అవగాహన కల్పించేందుకే 'సంకల్ప సిద్ధి'

● ఎంపీ నగేష్

ఆదిలాబాద్‌టౌన్: రైతులకు కావాల్సిన సాంకేతిక పనిముట్లతో పాటు పంటలు పండించే విధానంపై వారికి అవగాహన కల్పించేందుకే కేంద్ర ప్రభుత్వం సం కల్ప సిద్ధి కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీ నగేష్ అన్నారు. ఆదివారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో సంకల్ప సిద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన 18 మండలాలకు చెందిన రైతులకు వ్యవసాయ సాగు, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న సహకారంపై రైతులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఇరిగేషన్ పెంచడం రైతులకు సైతం హెల్త్‌కార్డులు, కోల్డ్ స్టోరేజీ, రైతుకు ఆదాయం పెంచడం వంటి వాటిని 1942 ఆగస్టు 9న సంకల్పించిన క్విట్‌ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దీనిని చేపట్టడం జరిగిందన్నారు. ఈ పథకం 2022 వరకు ఐదు సంవత్సరాల పాటు కొనసాగుతుందన్నారు. రైతులు పంట పొలాల్లో పత్తి కట్టేలు కాల పెట్టకుండా వాటిని క్రేషర్ ద్వారా పొట్టుగా చేసి పొలంలోనే చల్లుకోవాలన్నారు. పొలంలో పత్తి కట్టేను కాలబెట్టడం వల్ల భూమి సారవంతం కోల్పోతుందన్నారు. అంతే కాకుండా భూమిలోని సేంద్రీయం తగ్గిపోతుందన్నారు. ఇక్కడున్న సేంద్రీయ ఎరువులను రైతులు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటున్నారని పేర్కొన్నారు. ఈ ఎరువులను ఇతర ప్రాంతాలకు విక్రయించకుండా రైతులు తమ పంట పొలాల్లో వినియోగించుకోవాలన్నారు. రైతులకు ప్రభుత్వం ద్వారా అగ్రిక్లినిక్ ఏర్పాటు చేసి ట్రాక్టర్, దుక్కి షేటర్, పత్తి, పత్తి కట్టేను ఎరువుగా చేసే యంత్రాలు, రైతులకు అవసరం ఉన్న పరికరాలను ఉంచే క్లీనిక్‌లు జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటిని రైతులు వినియోగించుకొని పంటల సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. అంతకు ముందు సంకల్ప సిద్ధి కరపత్రాలను రాష్ట్ర డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి, శాస్త్రవేత్తలు, దత్తాత్రి, లక్ష్మణ్, ప్రవీణ్, సుదాన్షు, వ్యవసాయ శాఖ అధికారి ఆశాకుమారిలు పాల్గొన్నారు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎంపీ నగేష్, లోక భూమారెడ్డి, అధికారులు, శాస్త్రవేత్తలు

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

● టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి



మాట్లాడుతున్న నలమాస రవి

ఆదిలాబాద్‌టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా కేజీబీవీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇతర సమస్యలు పరిష్కరించాలని అనేక రూపాలలో పోరాటాలు చేస్తామని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమాస రవి అన్నారు. ఆదివారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో సంఘం జిల్లా సదస్సును నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కేజీబీవీల్లో టీచర్లను, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని విద్యాశాఖ ఉన్నతాధికారులకు, మంత్రులను టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఎన్నో సార్లు కోరిందన్నారు. కానీ ఈ ప్రభుత్వం రేపో మాపు అని కాలయాపన చేస్తుందే తప్ప సమస్యలను మాత్రం పరిష్కరించలేదని ఆయన ఆరోపించారు. జీతాల పెంపుకు కేజీబీవీ సొసైటీ తీర్మాణం చేసి రెండు నెలలైన ఇంత వరకు ఉత్తర్వులు జారీ చేయలేదని మండిపడ్డారు. ఈ పరిస్థితుల్లో పోరాటం తప్ప మరోక మార్గం లేదన్నారు. అందుకు ఈ నెల 28న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ ఎదుట పెద్ద సంఖ్యలో ధర్నాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు లక్ష్మణ్‌రావు, శివన్న, స్వామిలున్నారు

'క్రమశిక్షణతో జాతీయ స్థాయికి అర్హత సాధించాలి'

ఆదిలాబాద్‌టౌన్: క్రమ శిక్షణతో క్రీడాకారులు క్రీడల్లో రాణించి జాతీయ స్థాయికి అర్హత సాధించాలని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లాలో జరుగనున్న అండర్-17 క్రికెట్ పోటీల్లో భాగంగా ఆదివారం స్థానిక లిటిల్ ప్లవర్ పాఠశాలలో జట్టు ఎంపికను చేశారు. 17 మంది సభ్యుల జట్టును ఎంపిక చేసిన బాలూరి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం అండర్-17 జట్టు జిల్లా స్థాయిలో క్రికెట్ పోటీల్లో పాల్గొనడం జరుగుతుందన్నారు. త్వరలో ఉమ్మడి జిల్లాలోని జట్లు జోనల్ స్థాయిలో పోటీ పడుతాయన్నారు. స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో నిర్వహి ంచే ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని క్రికెటర్లతో ఒక జట్టును ఎంపిక చేసి త్వరలో మళ్లీ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు వీరిని పంపించడం జరుగుతుందన్నారు. కావున క్రీడాకారులు క్రమ శిక్షణతో, క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల శ్రీనివాస్, పెటా సంఘం అధ్యక్షుడు కోరెడ్డి పార్థసాథి, కోచ్‌లు రాష్ట్రపాల్, స్వా మి, లిటిల్ ప్లవర్ స్కూల్ క్రీడాకార్లు కోచ్ గజేందర్ పటాస్కర్, క్రీడాకారులున్నారు.


ఎంపిక జట్టుతో గోవర్ధన్‌రెడ్డి

'బీజేపీతోనే దేశంలో అభివృద్ధి సాధ్యం'

ఉట్నూర్ రూరల్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతోనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని బీజేపీ గిరిజన మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెందూర్ ప్రభాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని ఎందా, కుమ్మరితాండ, సాలేవాడ, తాండ్రలలో గడప గడపకు బీజేపీ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలకు చెందిన యు వకులు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంలో పూర్తి విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు పేర్లు మార్చి తమ పథకాలుగా రాష్ట్ర ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుంద న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చ జిల్లా కార్యదర్శి కా టం రవీందర్, నాయకులు ముండే గజానంద్, శ్యాం, హీరు, విఠల్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువా వేస్తున్న దృశ్యం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యా విషయాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. ప్రేమ బెడిసికొట్టే అవకాశం ఉంది. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పొదపు పథకాలు, పెట్టుబడుల విషయంలో ఆచితూచి ముందడుగు వేయండి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ వ్యవహారాలు మనస్తాపం కలిగిస్తాయి. బదిలీ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. కార్యాలయంలో కొంత అసౌకర్యానికి గురవుతారు. వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): విద్యార్థులు లక్ష్య సాధనకు పట్టుదలతో కృషి చేయాల్సి ఉంటుంది. వాహనాల కారణంగా అసౌకర్యానికి గురవుతాయి. రిప్రజెంటేటివ్‌లు, ఏజెంట్లకు శ్రమాధిక్యం. సమావేశాల్లో మాటపడాల్సి వస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులకు అటంకాలు కలిగే అవకాశం ఉంది. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు. ఖర్చులు అదుపులో పెట్టుకోవాలి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): మనసును ఏదో వెలితి బాధిస్తుంది. చేపట్టిన పనులకు ఆటంకాలు ఎదురువుతాయి. కొత్తగా చేపట్టే పనుల ప్రారంభాన్ని వాయిదా వేయండి. అన్ని విషయాల్లో శ్రమాధిక్యం తప్పకపోవచ్చు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో అవాంతరాలు ఎదురవుతాయి. దీర్ఘకాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. రహస్య సమాచారం అందుకుంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మ్యూచువల్ ఫండ్స్, బ్యాంక్ డిపాజిట్లు, పొదుపు పథకాల వ్యవహారాలకు అనుకూల సమయం కాదు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. స్నేహానుబంధాలు బలపడతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకోని చికాకులు ఎదురవుతాయి. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగే అవకాశం ఉంది. సంకల్ప సాధనకు పట్టుదలతో కృషి చేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రణాళిక లోపించడం వల్ల లక్ష్యాలు సాధించలేకపోతారు. న్యాయపరమైన వివాదాలకు ఆస్కారం ఉంది. సమావేశాలు, చర్చలు, వ్యూహరచనలకు అనుకూలం. విద్యార్థులకు శుభప్రదం.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆస్పత్రులు, బ్యాంకులు, చిట్‌ఫండ్‌లు, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ఆర్థికంగా నిరుత్సాహకరం. గ్రాట్యుటీ, బీమా, పింఛన్ వ్యవహారాలు కొలిక్కి వస్తాయి. బాధాకరమైన సమాచారం అందుకుంటారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఆర్థిక విషయాల్లో భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వేడుకల్లో ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నష్టాలు తప్పకపోవచ్చు. సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వ్యవసాయం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారు లక్ష్య సాధనకు అధికంగా శ్రమించాలి. విందుల్లో పరిమితి పాటించాలి. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు. ఆస్పత్రులు సందర్శించాల్సి రావచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మా నీళ్లు మాకే కావాలి..

- ఇతర ప్రాంతాలకు తరలిస్తే ఊరుకోం...
- కడెం నుంచి మంచిర్యాల వరకు చైతన్య పాదయాత్ర
- కేవీ ప్రతాప్, నైనాల గోవర్ధన్



సమావేశంలో మాట్లాడుతున్న నైనాల గోవర్ధన్

జన్నారం: మా నీళ్ల మాకే కావాలి... మా వనరులు మాకే కావాలి.. స్థానికంగా రైతులు అభివృద్ధి చెందితేనే మరో జిల్లా ప్రజల కోసం నీరు తరలించాలి అని ప్రాణహిత ప్రాజెక్టు పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్, జల సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆంధ్ర పాలకులు దోచుకున్నారని, నేడు బంగారు తెలంగాణ కోసం పాటుపడుతామంటూనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తరువాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ను దోచి సిద్దిపేట, మెదక్ జిల్లాలను అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో మిషన్ భగీరథ పేరిట ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారే తప్పా ఏ గ్రామానికి నీరందించారని ప్రశ్నించారు.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో 7 టీఎంసీల నీరుతోనే కడెం ప్రాజెక్టు నిండిపోతుందని, అందులో 3టీఎంసీల నీరు రైతాంగానికి కెనాల్ ద్వారా నీరందిస్తుందంటే మరో 3టీఎంసీల నీరు డెడ్ స్టోరేజీలో ఉండిపోతాయన్నారు. మిషన్ భగీరథ పేరిట ఉన్న నీటిని తరలిస్తే రైతాంగానికి ఆఖరి దశలో ఉన్న పంటకు ఏ విధంగా నీరు అందిస్తారని ప్రశ్నించారు. కడెం ప్రాజెక్టు లేక వరద నీటిని ఎప్పటికప్పుడు ప్రతీ ఏడు సుమారు 10 టీఎంసీల నీటిని గోదావరికి వదిలి ఎల్లంపల్లి ప్రాజెక్టును నింపుతున్నారని, ఈ ఎల్లంపల్లి ప్రాజెక్టును నింపుకొని మెదక్ జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పంపుకుంటున్నారని, ఇక్కడి నీరు ఇక్కడి రైతాంగానికి అందిన తరువాతే మెదక్, సిద్దిపేట జిల్లాలకు పంపుకోవాలన్నారు. స్థానికంగా ఉన్న రైతాంగం నోట్లో మట్టి కొట్టి ఉన్న నీటిని దోచుకుపోవడం ఎంత వరకు సరైందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని కాళేశ్వరం వరకు పూర్తి స్థాయిలో నీరు చేరాలంటే కేవలం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నదుల ద్వారా వెళ్లాలేగాని ఇక్కడి నీటిని దోచుకొని మెదక్, సిద్దిపేటలకు పంపడమేమిటని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా నాగార్జున సాగర్‌లో ప్రస్తుతానికి 9 టీఎంసీల నీరు, శ్రీశైలంలో 200 టీఎంసీలకుగాను కేవలం 20 టీఎం సీల నీరు, ఎస్ఆర్ ఎస్పీలో కేవలం 12 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నాయని, ఈ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కడెం ప్రాజెక్టులో 700 అడుగులకు గాను 693 అడుగుల నీరు ఉందని, ఈ నీటిని కెనాల్ ద్వారా విడుదల చేసి గోదావరిలో కలిపి ఎల్లంపల్లి నుంచి నీటిని దోచుకుపోవాలని చూస్తున్నారన్నారు. కడెం ప్రాజెక్టు నుంచి దండేపల్లి వరకు నీరందాలంటే కడెం ఆయకట్టుపైన అసంపూర్తిగా ఉన్న కుట్టీ ప్రాజెక్టు, మరో మూడు ప్రాజెక్టులను వెంటనే పూర్తి స్థాయిలో నిర్మించాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని మంచిర్యాల వరకు రైతాంగానికి నీరు అందించిన తరువాతే మిగతా ప్రాంతాలకు నీటిని తరలించాలని డిమాండ్ చేశారు. దీని కోసం త్వరలోనే కడెం నుంచి మంచిర్యాల వరకు ప్రజల సమక్షంలో రైతాంగంచే భారీ చైతన్య పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఈ చైతన్య పాదయాత్రకు రాష్ట్రంలోని అన్ని వర్గాలవారు, అన్ని పార్టీల వారు ఏకమై తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక రైతులు, వివిధ పార్టీల నాయకులు రాజశేఖర్, బెంజీమెన్, అల్లం లచ్చన్న, నరేష్, వెంకటరాజం, రాజన్న, అశోక్, లింగన్న, ప్రభుదాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ తపస్ ర్యాలీ



మంచిర్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న తపస్ నాయకులు

మంచిర్యాల టౌన్: ఉద్యోగ ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల నుంచి ఐబీ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా నాయకులు సీపీఎస్ రద్దు చేయాలని ఫ్లకార్డులతో తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షుడు పోగుల భూమయ్య మాట్లాడుతూ సీపీఎస్ విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్నే అమలు చేయాలని, తక్షణమే ప్రభుత్వం చొరవ తీసుకొని ఆ దిశగా కృషి చేయాలని డిమాండ్ చే శారు. ఈ ర్యాలీకి సీపీఎస్ టీఈఏ జిల్లా అధ్యక్షుడు గాదె మహిపాల్, ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి మద్దతు పలుకగా తపస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బండి రమేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, నర్సయ్య, జిల్లా కార్యదర్శులు రాజమల్లు, ఆర్థిక కార్యదర్శి సమ్మయ్య, మీడియా కన్వీనర్ ఊడెం శ్రీనివాస్, వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, టీడబ్ల్యూటీయూ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

'విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటం'

బెల్లంపల్లి టౌన్: రాష్ట్రంలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పోరాట కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు మాసాడి బాబురావు తెలిపారు. ఏబీవీపీ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల శిక్షణ శిబిరం బెల్లంపల్లిలోని మహేశ్వరి భవనంలో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. అనంతరం పలు తీర్మాణాలను ఆమోదించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి రంజిత్‌కుమార్, వర్కింగ్ కమిటీ సభ్యుడు కృష్ణదేవరాయులు, జిల్లా ఏబీవీపీ అధ్యక్షుడు భరత్‌కుమార్, కన్వీనర్ అశ్విన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మురళి శ్రావణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడీదారుల కనుసన్నల్లో మార్కెట్ వ్యవస్థ

- జాతీయ ఉపాధ్యక్షుడు డీ వీ కృష్ణ



సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టీయూ జాతీయ ఉపాధక్షుడు డీ వీ కృష్ణ, హాజరైన నాయకులు

నస్పూర్: పెట్టుబడీదారుల కనుసన్నల్లోనే మార్కెట్ వ్యవస్థ పూర్తిగా నడుస్తుందని, ఇలాంటి పరిస్థితుల కారణంగా అనేక సంక్షోభాలను, ఒడిదుడుకులను ఏదుర్కోవాల్సి వస్తోందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) జాతీయ ఉపాధ్యక్షుడు డీ వీ కృష్ణ అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు మంచిర్యాల జిల్లా నస్పూర్ మండలం సీసీసీ కార్నర్‌లోని మల్లారెడ్డి హాల్‌లో ఆదివారం ముగిసాయి. ముగింపు సమావేశానికి ఐఎఫ్‌టీయు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె రాజన్న అధ్యక్షత వహించగా డీ వీ. కృష్ణ పాల్గొని మాట్లాడారు. పెట్టుబడిదారుల విధానాల కారణంగా అనేక సంక్షోభాలు తలెత్తాయని విమర్శించారు. మార్కెట్ విస్తరణ పేరిట ప్రపంచాన్నే కబళించాలనే దురాశ ఫలితమే నేటి సంక్షోభాలకు కారణాలన్నారు. గుత్యాధిపత్యం కారణంగా వ్యవస్థ ఆధ్వాన్నంగా మారిందన్నారు. బ్యాంకు, ద్రవ్య పెట్టుబడి కలిపి ఫైనాన్స్ పెట్టుబడిగా మారుతుందన్నారు. జాతీయ బ్యాంకుల ద్వారా 15 లక్షల కోట్ల రుణాలు తీసుకుని, చెల్లించలేని విధంగా మారయన్నారు.

ప్రజా సంపద, కార్మిక వర్గ శ్రమ దోపిడికి గురి చేస్తూ పెట్టుబడి దారులు కోట్లకు పడగలెత్తుతున్నారని విమర్శించారు. ముగింపు సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, సంపత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి చాంద్‌పాషా, రాష్ట్ర నాయకులు ఎస్ఎల్ పద్మ, జిల్లా నాయకులు బ్రహ్మానందం, జాఫర్, దేవరాజ్, మైసూసింగ్, ప్రగతిశీల మహిళ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ, జ్యోతిరాజకళ, శోభ, సుగుణ, అరుణోదయ కళాకారులు మల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸ ....
2. NGKI ▸ ....
3. DMBU ▸ ....
4. MEUT ▸ ....

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸ ....
2. తణంక్ష ▸ ....
3. త్తిడిఒ ▸ ....
4. సంవికా ▸ ....

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికీ, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటిలెజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంగై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్సులో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి





నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!!

టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

జవాబులు

చెప్పగలరా? : పాయసం
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE

అదో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల. ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో వెలవెలబోతుండేది. ప్రభుత్వం ఏ జీవోతో ఎప్పుడు మూసేస్తుందో తెలియని పరిస్థితి ఉండేది. కానీ ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో దాని దశ తిరిగింది. మూడేళ్ల క్రితం ఆంగ్లమాధ్యమం ప్రవేశపెట్టడం, ఉపాధ్యాయుల ప్రచారంతో ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో కళకళలాడుతున్నది.

◆ మందమర్రి

నాడు వెలవెల..
నేడు కళకళ



కరాటేలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు

- మందమర్రిలోని కేకే 5ఫిల్టర్ బెడ్ ప్రాథమిక పాఠశాల పరిస్థితి
- ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో ముసివేత దిశగా..
- ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో జిల్లాకే ఆదర్శం
- ఉపాధ్యాయుల కృషి, అంకితభావంతో దినదినాభివృద్ధి

మందమర్రి పట్టణంలోని కేకే 5 ఫిల్టర్‌బెడ్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రైవేట్‌కు దీటుగా దూసుకెళ్తున్నది. విద్యార్థులను చేర్చుకోవడంలోనూ వారిని మెరికల్లా తీర్చిదిద్దడంలోనూ ఇక్కడి ఉపాధ్యాయుల పాత్ర అనిర్వచనీయం. అందుకే ఒకప్పుడు 20 మంది విద్యార్థులతో వెలవెలబోగా, ప్రస్తుతం 300 మంది విద్యార్థులతో కళకళలాడుతున్నది.

● ఉపాధ్యాయుల కృషితో..

ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఏటా వేసవి సెలవుల్లో కాలనీల్లోని చిన్నారుల పూర్తివివరాలు సేకరిస్తున్నారు. అనంతరం ఇల్లిల్లూ తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో నిపుణులైన ఉపాధ్యాయులుండరనీ, వేలకొద్దీ ఫీజులు వసూలుచేస్తారనీ, తాము అన్ని విధాలా శిక్షణ పొందామనీ, తమ పాఠశాలకు చిన్నారులను పంపితే పిల్లలను మెరికల్లా తీర్చిదిద్దుతామంటూ విశ్వాసం కల్పిస్తున్నారు. దీంతో చాలా మంది తల్లిదండ్రులు తమ చిన్నారులను ఈ పాఠశాలకు పంపుతున్నారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పాఠాలు బోధించడమేగాక ప్రతి నెలా తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల పట్ల ఎలాంటి శ్రద్ధ తీసుకోవాలో, ఇంటి వద్ద ఎలా చదివించాలో సూచిస్తున్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు (ఫైల్)

● విప్ దత్తత..

ఇక్కడి ఉపాధ్యాయుల కృషిని గమనించిన ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, తన తండ్రి నల్లాల రాజం పేరిట ఈ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకున్నారు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున అదనపు గదుల నిర్మాణంపై దృష్టి సారించారు. రాజీవ్ విద్యామిషన్ అధికారులతో మాట్లాడి రూ.13 లక్షల నిధులు మంజూరయ్యేలా చూశారు. ఈమేరకు అదనపు గదుల నిర్మాణం కొనసాగుతున్నది. ఈ పాఠశాల నడుస్తున్న తీరును చూసి, పలువురు దాతలు విరాళాలు అందించేందుకు ముందుకువస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో నలుగురు ప్రభుత్వోపాధ్యాయులు పని చేస్తుండగా మరో ముగ్గురిని డిప్యూటేషన్‌పై తీసుకొచ్చారు.

● ఆశ్చర్యపోయిన డీఈఓ

ఇటీవల ఈ పాఠశాల వార్షికోత్సవానికి డీఈఓ రవికాంత్‌రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇక్కడ చదువుతున్న విద్యార్థులు, వారిపట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పడుతున్న తపనను చూసి ఆశ్చర్యపోయారు. ఈ పాఠశాల తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని కొనియాడారు. విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు అనుసరిస్తున్న విధానాలు, బోధిస్తున్న తీరుపై వీడియో చిత్రీకరణ చేసి, అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ఈ తరహా విధానాలను రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు అనుసరించాల్సిన అవసరముందని డీఈఓ అభిప్రాయపడ్డారు. భవిష్యత్‌లో ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కృషితో విద్యార్థుల సంఖ్యను 600కు పెంచాలనీ, ఆ యజ్ఞంలో తాను కూడా భాగస్వామినవుతానని సభ నుంచే వెల్లడించారు.

ఉపాధ్యాయుల కృషి ఫలితంగానే..

-రమేశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు



మా ఉపాధ్యాయులు చేసిన కృషి ఫలితంగానే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. ఉపాధ్యాయుల మధ్య సమన్వయంతోనే పాఠశాల అభివృద్ధి పథంలో నడుస్తున్నది. రానున్న రోజుల్లో విద్యార్థుల సంఖ్య మరింతగా పెంచేందుకుప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. తెలుగు పాఠశాలలో ఆంగ్ల బోధన ప్రారంభించిన అతి కొద్ది కాలంలోనే ఇంత మంది విద్యార్థులు చేరడం మా ఉపాధ్యాయుల పని తీరుకు నిదర్శనం.

మరికొందరు ఉపాధ్యాయులను నియమిస్తాం

- ఎంఈఓ పోచయ్య



విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని మరికొందరు ఉపాధ్యాయులను నియమిస్తాం. ఈ పాఠశాల విద్యాబోధన, విద్యార్థుల సంఖ్య పరంగా మండలంలోనే ముందుంది. జిల్లా విద్యాధికారి కూడా ప్రత్యేకశ్రద్ధ చూపుతున్నారు. ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయులు ఎంచుకున్న లక్ష్యం పూర్తిచేసేందుకు నా వంతు సహాయసహకారాలు అందిస్తా.

సమష్టి కృషి వల్లే పాఠశాల అభివృద్ధి

- ఇన్నారెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు



సమష్టి కృషి ఫలితంగానే కేకే 5 ప్రాథమిక పాఠశాల దినదినాభివృద్ధి చెందుతున్నది. అసలు ఈ పాఠశాల ఉంటుందో లేదో అని కూడా పలువురు అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిని సవాలుగా తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా పనిచేశాం.

వీరి పథం.. పర్యావరణ హితం!



- మట్టి గణపతుల తయారీలో యువకులు
- సహజంగా లభించే వస్తువుల వినియోగం

కాగజ్‌నగర్ టౌన్: కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పలువురు యువకులు పర్యావరణ హిత గణపతుల తయారీలో తలమునకలయ్యారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, హానికారక రంగులు, రసాయనాలు వినియోగించకుండా కేవలం మట్టి, గడ్డి, తడకలు, పసుపుకొమ్ములు, రాగి చెంబులు, తదితర వస్తువులతో వినాయక విగ్రహాలను రూపొందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. రెండు నెలలుగా విగ్రహాలు రూపుదిద్దుకుంటుండగా, ప్రస్తుతం పూర్తికావచ్చాయి.

● యువజన గణేష్ మండలి..

కాగజ్‌నగర్ పట్టణం ద్వారాకానగర్‌లోని యువజన గణేష్ మండలిలో తేలి శ్రీనివాస్ ఏటా తన మిత్రులతో కలిసి పర్యావరణ అనుకూల విగ్రహాలను తయారుచేస్తున్నాడు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ఇతర రసాయన పదార్థాలు వినియోగించకుండా కేవలం తడకలు, వెదురు, తదితర పదార్థాలతో వినాయక ప్రతిమలు రూపొందిస్తూ నిర్వాహకులకు అందిస్తున్నాడు. ఈ ఏడాది 1500 రాగి చెంబులను ఉపయోగించి, విగ్రహాన్ని తయారుచేస్తుండడం విశేషం.

● ఆరాధన గణేష్ మండలి ఆధ్వర్యంలో..

ద్వారకానగర్‌కే చెందిన ఆరాధన గణేష్ మండలి ఆధ్వర్యంలో శ్రీకాంత్, అతని మిత్రులు కలిసి గోనెసంచులు, వెదురు, తదితరవస్తువులతో వినాయక విగ్రహాలను తయారుచేస్తున్నారు. ఏటా ఎలాంటి రసాయనాలు, హానికారక రంగులు లేకుండా ప్రతిమలను రూపొందిస్తుండడం విశేషం. ఈ ఏడాది కేవలం పసుపుకొమ్ములతో విగ్రహాన్ని తయారుచేస్తుండడం విశేషం.

● లక్ష్మీనారాయణ ఆలయంలో..

కాగజ్‌నగర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ ఆలయంలో ప్రతిష్ఠించేందుకు మట్టితో గణనాథుడి విగ్రహన్ని తయారుచేస్తున్నారు. ప్రధానంగా తయారీదారు రాజు ప్రత్యేక చొర వతో వివిధ చెరువుల్లోని మట్టిని తీసుకొచ్చి వినాయక విగ్రహాన్ని రూపొందిస్తున్నాడు. తయారీ కోసం ఎలాంటి హానికారక రసాయనాలుగానీ రంగులుగానీ వినియోగించడం లేదు.

పర్యావరణ పరిరక్షణ కోసం...

-శ్రీకాంత్, ఆరాధన గణేష్ మండలి



పర్యావరణ పరిరక్షణ కోసం మేము మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. ఇందులో భాగంగా ఈసారి వినూత్నంగా పసుపుకొమ్ములతో గణనాథుడిని రూపొందిస్తున్నాం. రెండు నెలలుగా ఇదే పనిలో ఉన్నాం. ఏటా వైవిధ్యమైన గణనాథుడి విగ్రహాలు తయారుచేస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి హానికారక రంగులు, పదార్థాలు వినియోగించలేదు.

గత 15 ఏళ్లుగా...

-తేలి శ్రీనివాస్, యువజన గణేష్ మండలి



15 ఏళ్లుగా గణనాథుడి విగ్రహాలు తయారు చేస్తున్నాం. కానీ ఎలాంటి కాలుష్యకారక పదార్థాలు వినియోగించడం లేదు. ఈ సారి 1500 రాగి చెంబులను ఉపయోగించి విగ్రహాన్ని రూపొందిస్తున్నాం. రెండు నెలల నుంచి క్రితం తయారీ మొదలుపెట్టాం. మరో మూడు రోజుల్లో విగ్రహం పూర్తవుతుంది.



కాగజ్‌నగర్‌లో రాగి చెంబులతో గణనాథుడి విగ్రహాన్ని తయారు చేస్తున్న గణేశ్ మండలి సభ్యులు ↑

← పసుపు కొమ్ములతో తయారవుతున్న గణనాథుడు

విజయవంతమైన 2వ వారం



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30

ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30

ASIAN CINEMAS అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30

ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20

ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15

PRASADS 10.45,2.30,5.00,7.30,10.30

PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00

PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00

PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00

PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00

INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40

INOX M.P. MALL 10.50,12.55,4.00,7.05,10.10

BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30

Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25

Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30

Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30

TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15

Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20

MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 11.00,4.30,7.30,10.00

ASIAN CINEMAS - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25

GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30

S2 CINEMAS - వరంగల్ 12.45,3.55,7.05,10.15

SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ

11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00

నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00

శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30

ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00

BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00

విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00

సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00

రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00

సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00

శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్

PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్

PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్

PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి

INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్

INOX ఎం.పి మాల్ - కాచిగూడ

BIG Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్

BIG Cinemas SHAMEERPET లియోనియో - శామీర్‌పేట్

Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి

Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి

Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్

TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్

Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి

MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్

ASIAN CINEPRIDE లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి

ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్

ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా

ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్

Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్

BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్

ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా ఎ/సి చింతల్

ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ

GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్

INIARA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్

మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | ఆదిత్య 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
10.45,1.00,3.15,5.30,11.00

పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి
11.00,1.35,2.55,4.50,7.45,10.40

పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
11.10,1.40,5.00,10.20

పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
10.30,2.25,7.40,10.30

పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్
1.35 & 8.00PM

ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్
10.35,2.10,5.30,7.45,11.00

ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ
10.20,3.05,8.00,10.20

సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి
11.30,2.10,4.55,7.40,10.20

సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్
11.40,2.00,4.55,7.25,9.45

సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి
12.00,2.20,4.55,7.50,9.50

బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట
11.30,5.00,10.50PM

బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్
12.00,5.20,10.40PM

మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్
5.10,7.50,10.30PM

సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
11.00AM & 10.25PM

సినీటౌన్ ఎ/సి - మియాపూర్
11.30AM & 6.30PM

టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్
11.00AM & 4.30PM

ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
11.00AM & 7.45PM

ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
1.50 & 10.40PM

ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట
2.30 & 9.20PM

ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ

ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్

ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్
11.30,2.30,6.15,9.15

శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

నార్నూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	94923 52102
ఎంపీడీవో	94408 65894
ఎస్సై	94409 00661
ఎంఈవో	94411 25098
కరెంట్ ఏఈ	83339 23870
పీఆర్ ఏఈ	94908 77719
ఏవో వ్యవసాయ శాఖ	72888 94052
వెటర్నరి డాక్టర్	85009 15156
ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ	94917 70672
ఏపీవో, ఈజీఎస్	80966 04191
డాక్టర్ శ్రీనివాస్, నార్నూర్ పిహెచ్‌సీ	98497 32157

వరంగల్ డిక్లరేషన్‌కు రెండు దశాబ్దాలు

● ప్రజా, ఉద్యోగ సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ● పాల్గొన్న తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రామారావు

ఉట్నూర్: త్యాగాలకు భయపడకుండా పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న రెండు దశాబ్దాల క్రితం చేసిన వరంగల్ డిక్లరేషన్ అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రామారావు విమర్శించారు. ఆదివారం టీపీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్ భవన్‌లో ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 జూన్ 2న తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటికీ ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితులకు విముక్తి లభించడం లేదన్నారు. ఏ ప్రయోజనం కోసం తెలంగాణ ప్రజలు స్వరాష్ట్రం కావాలని కోరారో ఆ ఫలితాలు కేవలం రాజకీయ నాయకులకే లభిస్తుందన్నారు. ఇలాగే జరిగితే తెలంగాణ సమాజం కోసం మరో పోరాటం చేయాల్సిన చారిత్రక సమయం ఆసన్నమైందన్నారు. రెండు దశలు గా తెలంగాణ పోరాటాలు జరిగాయని అన్నారు. 1997 డిసెంబర్ 28, 29 తేదీలలో ప్రజా ప్రతిఘటన వేదిక ఆధ్వర్యంలో ప్రజాస్వామిక తెలంగాణ వరంగల్ డిక్లరేషన్ ప్రకటించడం జరిగిందన్నారు. తెలంగాణలోని ప్ర జల మౌళిక సమస్యల పరిష్కారానికి కార్యచరణ జరగడం లేదన్నారు. వరంగల్ ఎజెండాల్లో 60 అంశాలున్న అమలులో సాధ్యం కావడం లేదని, భూ మి సమస్య, పరిశ్రమలకు బడ్జెట్ కేటాయింపు,



మాట్లాడుతున్న ఆత్రం సుగుణ

ఆదివాసులకు అడవులపై హక్కు, వ్యవసాయ రంగాల అభివృద్ధి, నిరుద్యోగం నిర్మూలన, అమలు కావడం లేదన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలకంటే రాజకీయ నాయకులకు తెలంగాణ ఏర్పాటుతో అనేక పదవులు వచ్చాయన్నారు. కేవలం పోలీసు శాఖలో మాత్రమే ఉద్యోగ భర్తీలు చేస్తున్నారన్నారు. ఆదివాసీ మహిళ సంఘం జిల్లా అధ్యక్షురాలు సుగునక్క మాట్లాడుతూ ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలన్ని బుట్టదాకలు అవుతున్నాయన్నారు. ప్రైవేటు పాఠశాలల ఏర్పాటుకు అనుమతులిస్తూ, ప్రభుత్వ స్కూల్స్‌ను మూసి వేసే చర్యలకు ప్రభుత్వం పూనుకుంటుందని ఆరోపించారు. విద్య, వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఎన్‌కౌంటర్‌లు ఉండవని, నక్సలైట్ల ఎజెండానే తమ ఏజెండా అని ప్రకటించిన ముఖ్యమంత్రి ఉద్యమకారులను సైతం అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో ధర్నా చౌక్‌ను ఎత్తి వేశారని ఆరోపించారు. ఈ సందర్భంగా లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు జాదవ్ రమణనాయక్ మాట్లాడుతూ తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని ప్రకటించిన అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. ఆశ్రమ పాఠశాలల్లో వార్డెన్‌లు, హెచ్‌ఎంలు విద్యార్థుల నోళ్లు కోట్టి అక్రమ ఆస్తులు కూడబెడుతున్నా వారిపై చర్యలు లేవన్నారు. మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సన్న బియ్యం అంటూనే దొడ్డు బియ్యం పంపిణీ చేస్తున్నారు. మానవ హక్కుల వేదిక ఉభయ రాష్ట్రాల కార్యదర్శి ఆత్రం భుజంగ్‌రావు మాట్లాడుతూ ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్భందాలపై సకల జనులు కలిసి వచ్చి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ గణేష్, బొజ్జు, సదానందం, రాథోడ్ రామారావు, బాగుబాయి, కనక వెంకటేష్, జాదవ్ సత్యపాల్, రాథోడ్ గజేందర్, కో రేంగ సీతారాం, జాదవ్ సురేష్‌లు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు.

నేడే పొలాల అమావాస్య పండుగ

● రైతుల కొనుగోళ్లతో సందడిగా మారిన మార్కెట్లు..

ఉట్నూర్/ఇంద్రవెల్లి: ఉట్నూర్ ఏజెన్సీలో సోమవారం పొలాల పండుగ నిర్వాహణ కోసం ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఏజెన్సీలోని గిరిజన గ్రామాల ప్రజలకు శ్రావన మాసం ముగింపు రోజున అమావాస్యను పురస్కరించుకొని ఎద్దుల పండుగ (పొలాల పండుగ) నిర్వహిస్తుంటారు. తమ వ్యవసాయ పనుల్లో ఎద్దులు ఎంతో ఉపకరిస్తాయని, ఇందులో భాగంగా రైతులు పొలాల అమావాస్య సందర్భంగా తమ ఇండ్లలో ఉన్న ఎడ్లతో పాటు పాడి పశువులను సైతం వివిధ రంగులతో ఆలంకరించి, ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి పొలాల పండుగ జరుపుకుంటారు. ఎద్దుల ఆలంకరణ కోసం కావాల్సిన ఎడ్ల బట్టలు, మొగుతాళ్లు, వివిధ రకాల రంగులు, మొదలైనవి ఆదివారం ఉట్నూర్, ఇంద్రవెల్లిలో రైతులు భారీగా కొనుగోళ్లు చేశారు. పొలాల పండుగ



ఉట్నూర్‌లో సామగ్రి కొనుగోలు చేస్తున్న రైతులు

వారసంత కావడంతో వ్యాపార సంస్థలలో వ్యాపారులు బిజీ, బిజీగా కనిపించారు. సోమవారం ఎద్దులను ఆలంకరించి గ్రామాల్లో ఉన్న హనుమాన్ మందిరాలకు ఎడ్లను తీసుక వెల్లి దేవాలయం చుట్టు ఎద్దులను ప్రదక్షణలు చేయించి ఇండ్లకు తిరిగి వచ్చాక, వాటికి నైవేద్యం పెట్టిన అనంతరం రైతులు తమ ఇండ్లలో భోజనాలు చేస్తారు.

పొలాల పండుగకు సెలవు ప్రకటించాలి: నేతకాని రాష్ట్ర అధ్యక్షుడు అశోక్

ఉట్నూర్: తెలంగాణలో నేతకాని ప్రజలు అధికంగా జరుపుకునే పొలాల పండుగకు తెలంగాణ ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని నేతకాని హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం అశోక్ డిమాండ్ చే శారు. ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి పొలాల పండుగ జాతర పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నేతకాని పొలాల పండుగ జాతర సంఘం ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామన్నారు. పొలాల పండుగ చరిత్రను గుర్తించి ప్రభుత్వం సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తపల్లి గంగేష్, జాడీ రాజేష్, కేశవ్, నవీన్‌లున్నారు.

కురుస్తున్న వర్షాలతో టమాట సాగుపై రైతుల దృష్టి

● ఖాళీ స్థలాల్లో టమాట నారు వేస్తున్న రైతులు..

ఉట్నూర్: అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు రైతులు టమాట పంట సాగు వైపు దృష్టి కేంద్రీకరించారు. ఉట్నూర్ ఏజెన్సీలోని ఉట్నూర్, ఇంద్రవెల్లి, నార్నూర్, గాదిగూడ మండలాల్లోని కొంత మంది రైతులు టమాట పంట సాగుపై ఆసక్తి చూయిస్తున్నారు. ఖరీఫ్ పంట కాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నప్పటికీ సరైన వర్షా పాతం లేక పోవడంతో రైతులు కొందరు తమ భూముల్లో ఖాళీ స్థలాలను ఉంచుకొని కూరగాయల పంటలు సాగు చేయాలని భావించడంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూరగాయల రైతులు టమాట నారు కొనుగోలు చేసుకొని తమ చేన్లలో ఉన్న ఖాళీ స్థలాల్లో టమాట నారు పెడుతున్నారు. మండలంలోని శ్యాంపూర్, సాలేవాడ, తాంఢ్రా, కుమ్మరి తాండ, ఎందా, పులిమడుగు, నర్సాపూర్, చాందూరి, ఉమ్రిలతో పాటు ఇంద్రవెల్లి మండలంలోని దనోరా, దస్నాపూర్, దేవాపూర్, గౌరాపూర్‌లతో పాటు నార్నూర్, గాదిగూడ మండలాల్లో రైతులు టమాటను సాగు చేయడంలో నిమగ్నమయ్యారు.



టమాట నారు వేస్తున్న రైతులు

'ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలి'

ఉట్నూర్: ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తు గిరిజనేతరులకు కొమ్ముకాస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి రాజీనామా చేయాలని, ఎమ్మెల్సీ పురాణం సతీష్‌పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఆదివాసీ సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. ఆదివారం స్థానిక కుమ్రంభీం ప్రాంగణంలోని పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఆదిలాబాద్, కుమ్రంభీం జిల్లాలకు చెందిన ఆదివాసీ సంఘాల ప్రతినిదులు మెస్రం మోతిరాం, కొడప నగేష్, వెడ్మ బోజ్జు, ఆత్రం భుజంగ్‌రావు, అనక దేవేందర్, మెస్రం శేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1/70 చట్టం, పెసా చట్టం అతిక్రమిస్తు గిరిజనేతరులకు పహానీలు ఇస్తున్న తహసీల్దార్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనేతరులకు పహానీలు ఇప్పిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి రాజీనామా చేయాలని, అదే విధంగా గిరిజనేతరులకు సహకరిస్తు ఆదివాసులకు మోసం చేస్తున్న ఎమ్మెల్సీ పురాణం సతీష్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసీటి కేసు నమోదు చేయాలన్నారు. మేరకు 24న జైనూర్ మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో మహా ధర్నా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్రం సుగుణ, కనక వెంకటేష్, గెడాం జనార్ధన్, కుడిమెత మధు, విజయ్, తిరుపతి, అంబాజీరావు, బాపురావు, శంకర్, తొడసం శంభు, కోట్నాక జల్పత్‌రావులు పాల్గొన్నారు.

యువకులు సేవా కార్యక్రమంలో ముందుండాలి



గ్రంథాలయంలో సర్పంచ్, యువకులు

ఇంద్రవెల్లి: యువకులు సేవా కార్యక్రమంలో పాల్గొని సమాజ అభివృద్ధికి పాటు పడాలని గౌరపూర్ సర్పంచ్ మడావి సుంగు అన్నారు. ఆదివారం మండలంలోని గౌరాపూర్‌లో ఆదర్శ్ భజరంగ్ యువజన సంఘం ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు నిరుద్యోగుల ఉపయోగం కొరకు యువజన సంఘం గ్రంథాలయం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఇదే విధంగా యువకులు సమాజ సేవలో పాల్గొనాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఎన్నో పథకాల గురించి గ్రామస్తులకు తెలియక అవి అమలు కావడం లేదన్నారు. పథకాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించి అవి సద్వినియోగం అయ్యేటట్లు చూడాలని ఆయన యువకులకు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు మంగం అంకుష్, కార్యదర్శి అనీల్‌కుమార్, ఉపాధ్యక్షులు గేడాం రవీందర్, రైతు స్వర్యావేదిక అధ్యక్షుడు సంగెపు బొర్రన్న, గ్రామస్తులు కిషన్, సంజీవ్, సుందర్, యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి'

నార్నూర్: నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సేవాలాల్ యువజన సంఘం మలంగి గ్రామ అధ్యక్షుడు జాదవ్ కైలాస్ కోరారు. ఉపాధి లేక అవస్థలు పడుతున్న యువకులకు ప్రభుత్వం చిన్న చూపు చూపుతుందని దీంతో యువకులు పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ వరకు చదివి వృధాగా ఉన్నారని, దీంతో ఉపాధి లేక ఇంటి పనులు చేయలేక వృధాగా ఉంటున్నారన్నారు. నిరుద్యోగ యువకులకు నిరోద్యగ బృతి చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్యాంపూర్‌లో మామిడి మొక్కల పంపిణీ

ఉట్నూర్ రూరల్: మండలంలోని శ్యాంపూర్ గ్రామ పంచాయితీలో మహిళలకు మామిడి మొక్కలను సర్పంచ్ భగీర్తజగదీష్ మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హారితహారం కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు ఇండ్లలో మొక్కలు పెంచుకుంటే ఎంతో ఆహ్లాదంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లక్ష్మి, తారాబాయి, కళ్యాణ్, చింటులతో పాటు మాజీ సభ్యుడు కాటం రాజేశ్వర్‌లు పాల్గొన్నారు.

గరీబ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



స్వచ్ఛ భారత్ చేస్తున్న యువకులు

ఉట్నూర్ రూరల్: మండలంలోని హస్నాపూర్‌లో ఆదివారం గరీబ్ వెల్వేర్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. గ్రామంలోని పలు ప్రాంతాలలో చెత్తా చెదారాన్ని తొలగించడానికి శ్రమ దానం చేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు బానోత్ జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, బాబులాల్, మంగీలాల్, శ్రీ మంగల్‌రాహుల్, శివప్రసాద్, అవిన్‌కుమార్, పలువురు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్‌లో సినిమాలు

తిరుమల	..	గౌతమ్‌నందా

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఏ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15

PVR మాదాపూర్ - 11.05,2.10,7.45

PVR బంజారాహిల్స్ - 10.25,4.25

PVR పంజాగుట్ట - 12.00,4.10

PVR 10.35,1.15,7.25,10.15

INOX బంజారాహిల్స్ - 4.25,10.25

INOX కాచిగూడ - 4.30,10.30

Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00

Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50

Cinépolis కూకట్‌పల్లి ఏ/సి - 1.55,7.30

Cinépolis మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55

Cinépolis అత్తాపూర్ ఏ/సి - 1.55,7.30

ASIAN కూకట్‌పల్లి - 1.40,7.40

ASIAN అత్తాపూర్ ఏ/సి - 1.40,7.20

ASIAN RADHIKA కాప్రా ఏ/సి - 4.40,10.40

ASIAN ఉప్పల్ - 10.50,4.30,10.30

Cine Planet కోంపల్లి - 1.25,4.15,10.15

MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15

T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15

MULTIPLEX BVK L.B.NAGAR ఏ/సి - 2.00,4.40,7.30

ASIAN హన్మకొండ - 1.40,7.40

GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20

SVC కరీంనగర్ - 6.15,9.15

S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45

టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40

సినీటౌన్ మల్టీప్లెక్స్ ఏ/సి - మియాపూర్ 2.15,9.45

గంగ మల్టీప్లెక్స్ ఏ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM

షెహన్ షా 70 ఏ/సి - హెచ్‌ఎంటి చింతల్ 2.30,9.30

రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15

శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీనివాస 70 ఏ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

స్వప్న 35 ఎంఎం ఏ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00

జగదాంబ ఏ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00

కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

సెలక్ట్ ఏ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

జ్యోతి ఏ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00

విమల్ ఏ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి ఏ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

లక్ష్మీ కళామందిర్ ఏ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00

ముకుంద్ ఏ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15

PVR - మాదాపూర్ 1.00,7.25

PVR - బంజారాహిల్స్ 4.00PM

PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM

PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30

Cinemas AMEERPET ఏ/సి - అమీర్‌పేట్ 7.30PM

Cinépolis ఏ/సి - కూకట్‌పల్లి 4.50PM

Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM

Cinépolis - అత్తాపూర్ 7.35PM

TIVOLI 11.00,10.00PM

Cine Planet - కొంపల్లి 1.50,7.40PM

మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM

ASIAN - ఉప్పల్ 1.45,7.45

T ఇసిఐఎల్ - 2.15,9.15

INOX - బంజారాహిల్స్ 2.25,7.25

INOX ఎంపి - కాచిగూడ 4.20PM

ASIAN - కూకట్‌పల్లి 7.30PM

ASIAN - అత్తాపూర్ 1.30PM

ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30

ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00

MULTIPLEX BVK - ఎల్‌బినగర్ 2.00,7.30

Cinetown - మియాపూర్ 2.30PM

ASIAN - హన్మకొండ - 4.50PM

GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM

ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15

శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఏ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఏ/సి - నర్సంపేట్

ఖమ్మం

వినోద ఏ/సి - ఖమ్మం
దుర్గా ఏ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఏ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఏ/సి - జగిత్యాల

నిజామాబాద్

విజయ ఏ/సి - నిజామాబాద్
ప్రియా ఏ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఏ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఏ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ

తిరుమల ఏ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఏ/సి - కోదాడ

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఏ/సి - నిర్మల్

మెదక్

సీతారామ ఏ/సి- సిద్దిపేట
రుక్మిణి ఏ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి

లక్ష్మీ ఏ/సి - తాండూర్
భవాని ఏ/సి - పరిగి

ముగిసిన ఎన్ఐఓఎస్ పరీక్ష

● ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 35,328 అభ్యర్థుల హాజరు



పరీక్షను పర్యవేక్షిస్తున్న రాష్ట్ర పరిశీలకు, ఉమ్మడి జిల్లా వయోజన విద్య డీడీ

ఆదిలాబాద్ టౌన్: నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ఐఓఎస్(నేషనల్ ఇన్స్టిట్యూషన్ ఓపెన్ స్కూల్) పరీక్ష ఆదివారం ముగిసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ పరీక్షకు 60 వేల మంది పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 35,328 మంది పరీక్షను రాశారని ఉమ్మడి జిల్లా వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ దుర్గా భవాన్ని తెలిపారు. ఈ పరీక్షలను రాష్ట్ర అబ్జర్వర్ టీజీ వెంకటకుమార్‌తో పాటు తాను పర్య వేక్షించినట్లు తెలిపారు. ఇటు ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 4 వేల మంది పరీక్షకు హాజరు కా వాల్సి ఉండగా 3,218 మంది పరీక్షలు రాశారని పేర్కొన్నారు. దీనిలో భాగంగానే ఆదిలాబాద్ జిల్లాలో బేల, జైనథ్, సిర్సన్న, లాండసాంగ్వి గ్రామాలను సందర్శించి అబ్జర్వర్‌తో పాటు పరీక్షలను పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే సంక్షకల్పంతో దేశ వ్యాప్తంగా ఈ పరీక్షను నిర్వహిం చిందన్నారు. ఈ పరీక్షను ఉమ్మడి జిల్లాలో విజ యవంతంగా ముగించుకున్నామని తెలిపారు. ముఖ్యంగా 15 సంవత్సరాలు నిం డి పాఠశాల మానేసి చదువుకోవాలనే ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరు ఈ పరీక్షకు హా జరవ్వడం సంతృప్తి కరంగా ఉందన్నారు. అటు ఈ పరీక్షకు అన్ని విధాలుగా సహకరించిన నాలుగు జిల్లాల కలెక్టర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతులు తెలిపారు.

వరుణుడి కరుణతో
పొలాలకు కళ

» వ్యవసాయ పనుల్లో రైతన్నల బిజీ

జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పత్తి చేలన్నీ కళకళలాడుతున్నాయి. వరినాట్లు ముమ్మరమయ్యాయి. ఇన్నాళ్లూ వానల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన అన్నదాతలు పొలం పనుల్లో బిజీగా మారారు. ఆదివారం వర్షంలోనూ మడులు సిద్ధం చేస్తూ, నాట్లు వేస్తూ, పత్తిచేలల్లో కలుపుతీస్తూ కనిపించారు. మందమర్రి, మంచిర్యాల, బెల్లంపల్లి, తాండూర్, జన్నారం, భీమారం, లక్షెట్టిపేట, జైపూర్ మండలాల్లో వర్షం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో చెరువుల కింద వరినాట్లు ఊపందుకున్నాయి.

◆ ఆంధ్రజ్యోతి, మంచిర్యాల

నారును పొలంలో వేస్తూ..



పత్తిలో కలుపు తీస్తూ..



ఒడ్డు చెక్కుతూ..



నాటు వేస్తూ..



పొలాన్ని సిద్ధం చేస్తూ..



వ్యవసాయ పనుల్లో రైతులు

పత్తి గట్టెక్కింది..

- అత్తె రాజయ్య, రైతు



ఎనిమిదిన్నర ఎకరాల్లో పత్తి వేసిన. వర్షం కోసం ఎదురుచూసి కళ్లు కాయలు కాసినయ్. రెండు రోజుల నుంచి వాన మంచిగ పడుతంది. దీంతో ఇక పత్తి గట్టెక్కినట్టే. మరో వారం పాటు వర్షాలు కురిస్తే ఢోకా ఉండదు.

నాట్లు వేస్తున్నం..

-ఉడత మల్లయ్య, రైతు



నార్లు పోసి, వానల కోసం ఎదురుచూస్తున్నం. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నాట్లు మొదలుపెట్టినం. వర్షం ఇలాగే కొనసాగితే బావుల్లో నీరు పైకి వస్తది. అప్పుడు పంట దక్కుతది. లేకుంటే ఎండిపోతది.

ఆరెకరాల్లో నాటేసిన..

- వెంకటేశ్, రైతు



ఆరెకరాల్లో వరి నాటు వేసిన. వర్షాల కోసం ఎదురుచూసిన. రెండు రోజులుగా మంచిగ పడుతున్నయి. ఇక పంటను కాపాడుకునే పనిలో ఉన్న. ఇంకా కొద్దిరోజులు వర్షాలు పడాలని దేవుడిని వేడుకుంటున్న.

'ఖని' ప్రభుత్వాసుపత్రిలో బాల భీముడు




గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో జన్మించిన శిశువు

» 4.5కిలోల బరువుతో సాధారణ ప్రసవం

కళ్యాణ్‌నగర్: గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో బాలభీముడు జన్మించాడు. తుమ్మ మహేశ్వరి అనే మహిళ ఆదివారం సాధారణ ప్రసవం ద్వారా 4.5కిలోల బరువున్న మగశిశువుకు జన్మనిచ్చింది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం బడ్డిగూడెంకు చెందిన మహేశ్వరి, సతీష్ దంపతులు చెన్నూర్‌లో కూలీ పని చేసుకుంటూ జీవిస్తున్నారు. గతంలో వీరికి ఇద్దరు ఆడ పిల్లలున్నారు. మూడో కాన్పు కోసం గోదావరిఖని ప్రభుత్వాసుపత్రికి వెళ్లగా ఆసుపత్రి సూపరింటెండెంట్ సూర్యశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ చంద్రశేఖర్, పద్మ, నర్సు సరోజ మహేశ్వరికి సాధారణ ప్రసవం చేశారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.



శిశువు తల్లి, వైద్య సిబ్బంది



ఉప్పొంగి ప్రవహిస్తున్న పొచ్చెర జలపాతం



జలపాతం వద్ద సందర్శకుల సందడి

'పొచ్చెర' పరవళ్లు..

బోథ్: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చిన్న చిన్న వాగుల్లోని నీరు పెద్ద వాగుల్లో కలవడంతో జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర జలపాతం ఆదివారం ఉప్పొంగి ప్రవహించింది. సెలవు దినం కావడంతో జలపాతం అందాలను తిలకించేందుకు భారీ సంఖ్యలో సందర్శకులు తరలివచ్చారు.

'ఈఎస్ఐ 100పడకల ఆసుపత్రి ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకారం

శ్రీరాంపూర్: సింగరేణి తాత్కాలిక కార్మికులకు ఈఎస్ఐ సేవలు అందించేందుకు 100పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడానికి కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ అంగీకరించినట్లు బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులి రాజారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన శ్రీరాంపూర్ విలేకరులతో మాట్లాడారు. తాము సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివా రం ఉదయం దత్తాత్రేయను కలిసి పలు సమస్యలు విన్నవించామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య వేదిక నాయకులు కొండపర్తి శంకర్, సత్యనారాయణ, మధు, పెద్దపల్లి గ ట్టయ్య, బీజేపీ భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జి కీర్తిరెడ్డి పాల్గొన్నారు.



దత్తాత్రేయకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు